విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 22 నవంబరు 2024 8 పేజీలు

మద్యం షాపులు కళకళ

- బార్లు వెలవెల
- కొవ్వూరులో బహిరంగంగానే మద్యం సేవనం

విశాలాంధ్ర-కొవ్వూరు : తల బొప్పి కడితే గాని.. తత్వం బోధపడలేదు అన్నట్లుగా కొవ్వూరులో బార్ల నిర్వాహకులకు ఇప్పుడు తత్వం బోధపడింది. కొత్త మద్యం పాలసీ అమలులోకి వచ్చిన నేపథ్యంలో బార్లకు కష్టకాలం ప్రారంభమైంది. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ దుకాణాలలో నాసిరకం మద్యమే లభించేది. దీంతో ధరలు ఎక్కువైనా బ్రాండెడ్ మద్యం తాగాలనుకున్న మద్యపాన ప్రియులు బార్లను ఆశ్రయించేవారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం ఇప్పుడు ప్రైవేటు మద్యం షాపులలో అన్ని రకాల మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చారు. దీంతో మద్యం కొనుగోలు దారులు బార్ల వైపు చూడటం మానేశారు. నూతన మద్యం పాలసీ అమలుకు ముందు బార్లలో క్వార్టర్ మద్యం బాటిల్‌పై గరిష్టంగా రూ.100, ఫుల్‌బాటిల్‌పై గరిష్టంగా రూ.500 అదనంగా అమ్మేవారు. ఇప్పుడు ప్రైవేటు మద్యం షాపులలో ఎమ్మార్పీకే మద్యం లభిస్తున్నది. వాస్తవంగా ప్రైవేటు షాపులకు ఎమ్మార్పీ కంటే 10.5శాతం తక్కువ ధరకు మద్యం వస్తుంది. ఎమ్మార్పీ ధరలు ఉల్లంఘించి అమ్మితే జరిమానా, షాపు లైసెన్స్ రద్దుచేస్తామని ▶మిగతా 2లో..

ఉద్యానవన పంటల సాగులో

వృద్ధి రేటు సాధించాలి

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: ఏలూరు జిల్లాలో ఉద్యానవన సాగులో 20 శాతం వృద్ధిరేటు సాధించడానికి రైతులను అన్నివిధాలా ప్రోత్సాహాన్ని అందిస్తామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు.స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం సుస్థిర ఆయిల్ పామ్ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలకు సంబంధించి జిల్లాలో ఆయిల్ పామ్, ఇతర ఉద్యానవన పంటల వృద్ధిపై రైతుల సమస్యలు, ప్రభుత్వ ప్రోత్సాహంపై రైతులకు అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆయిల్‌పామ్ ఉత్పత్తిలో ఏలూరు జిల్లా దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఏలూరు జిల్లాలో 1.16 లక్షల ▶మిగతా 2లో..

కిర్లంపూడి పోలీస్ స్టేషన్ ఎస్పీ తనిఖీ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా జగ్గంపేట సర్కిల్ పరిధిలో ఉన్న కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మిక తనిఖీ చేశారు. పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజుతో కలిసి పోలీస్ స్టేషన్ పరిసరాలను, భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించి కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ కుమార్‌కు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషనుని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి విషయాన్ని రికార్డుల్లో జాగ్రత్తగా నమోదు చేయాలని, పోలీస్ స్టేషనుకు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సామాజిక మాధ్యమాల్లో హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, డ్రంక్ అండ్ డ్రైవ్లో కానీ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి గాని పట్టుబడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సిఐ వైఆర్‌కే శ్రీనివాస్, కిర్లంపూడి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

పారిశుధ్య కార్మికుల పిఎఫ్ సొమ్ము అవకతవకలపై

సమగ్ర విచారణ జరిపించాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు

విశాలాంధ్ర-తణుకు: తణుకు జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల పిఎఫ్ సొమ్ము అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి కార్మికులకు న్యాయం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు,ఏపీ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) తణుకు శాఖ అధ్యక్షులు కోనాల భీమారావు డిమాండ్ చేశారు.గురువారం తణుకు జిల్లా ప్రభుత్వాసుపత్రి వద్ద కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తణుకు జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.అరుణకు అందజేశారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పిఎఫ్ సొమ్ము ఏడాదికి పైగా వారి ఖాతాల్లో జమ కావడం లేదన్నారు.సంబంధిత కాంట్రాక్టరు దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్ళినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు.కాంట్రాక్టర్ కార్మికుల ఖాతాల్లో పిఎఫ్ సొమ్ము జమ చేస్తున్నామని చెపుతున్నారని వాస్తవానికి సొమ్ము కార్మికుల పిఎఫ్ ఖాతాల్లో జమ కావడం లేదన్నారు.కార్మికుల పిఎఫ్ సొమ్ము విషయంలో పెద్ద అవినీతి జరిగి కోట్లాది రూపాయల పిఎఫ్ సొమ్ము అవినీతి జరిగిందనే అనుమానం బలపడు తుందన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికా రులు పిఎఫ్ సొమ్ము విషయంలో విచారణ కమిటీ నియమించి సమగ్ర విచారణ జరిపించి పిఎఫ్ సొమ్ము అవకతవక లపై నిగ్గు తేల్చాలని భీమారావు డిమాండ్ చేశారు. కార్మికుల రెండు నెలల వేతనబకాయిలు తక్షణమే చెల్లించాలని, జిల్లా ఆసుపత్రి స్థాయి కనుగుణంగా పారిశుధ్య కార్మికు లను నియమించాలని భీమారావు కోరారు. మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ కార్యదర్శి దర్శాని పుష్పలత, ఎం.వెంకటలక్ష్మి, వై.రత్నం,పి.విజయలక్ష్మి, నేకూరి లక్ష్మి,చింతాలు, డి ప్రసన్నకుమారి, డి.చిన్నా, ఇ.హైమావతి, ఎం.బేబి, యు.పెద్దమ్మ, టి.భారతి, డి.లక్ష్మణరావు, సాయికుమారి, తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు పరిహారం అందజేత



విశాలాంధ్ర బ్యూరో - తూర్పుగోదావరి : జూన్ 12న కువైట్ మాంగాఫ్ సూపర్ మార్కెట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తుల కుటుంబాలకు విదేశీ వ్యవహారాల చొరవతో ఒక్కొక్కరికి రూ.12, 64,000 చొప్పున పరిహారాన్ని అందజేసినట్టు కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో బాధిత కుటుంబాలకు చెందిన వారికి ఒక్కొక్కరికి రూ.10 లక్షలు చొప్పున పరిహారం అందజేసినట్లు తెలిపారు. గురువారం కలెక్టరు ▶మిగతా 2లో..

ఆపార్ నమోదు వేగవంతం చేయండి



విశాలాంధ్ర -భీమవరం: ఆపార్ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని అందరూ మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వార్డు అడ్మిన్ సెక్రటరీలతో గూగుల్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆపార్ నమోదు ప్రక్రియ వేగవంతం చేసి పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఒకటవ సంవత్సరం నుండి అంగన్వాడి పిల్లలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలలు ఆపార్ ప్రక్రియ నమోదును నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 6,46,962 గృహములకు 3,83,655 జియో ట్యాగ్ పూర్తికాగా 2,63,307 పూర్తిచేయవలసి ఉన్నాయని అన్నారు. జియోట్యాగ్ పూర్తికానివి పూర్తి చేయాలని ఆదేశించారు. గూగుల్ మీట్ లో జిల్లా గ్రామ, వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఏ.నాగేంద్ర ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి వి.అరుణ శ్రీ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు లిఖిత

విశాలాంధ్ర-ముదినేపల్లి : ముదినేపల్లి మండలం అల్లూరు పి.ఎస్.వి.ఎం జడ్పీ స్కూల్ విద్యార్థిని పంతగాని లిఖిత రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వేముల వెంకటేశ్వరరావు తెలిపారు. స్కూలు గేమ్స్

ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఎస్.పి.ఎస్ హై స్కూల్ లో నిర్వహించిన ఖోఖో అండర్ 14 బాలికల విభాగంలో 6వ తరగతి చదువుతున్న లిఖిత ఈనెల 23 నుండి 25 వరకు పల్నాడుజిల్లా కారంపూడిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల హెచ్ఎం శాంతి రామోజీరావు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ శీలం వెంకటశ్యామల, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

క్రీడల్లో ప్రతిభ చూపిన అనన్య పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-లింగపాలెం: చింతలపూడి జోన్ పరిధిలో ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలలకు అపస్మా ఆధ్వ ర్యంలో నిర్వహిం చిన క్రీడల పోటీలలో ధర్మాజీ గూడెం అనన్య

పాఠశాలకు చెందిన విద్యార్థులు వివిధ పోటీలలో ప్రతిభ చూపారు. ఈ పాఠశాలకు చెందిన 80 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొని బహుమతులు సాధించారు. కబడ్డీ, బ్యాడ్మింటన్, త్రో బాల్, పరుగు పందాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. చింతలపూడి జోన్ పరిధిలోని 12 పాఠశాలలకు చెందిన దాదాపు 1200 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. పోటీలను చింతలపూడి, ధర్మాజీగూడెంలో నిర్వహించారు. అనన్య పాఠశాల విద్యార్థులు సాధించిన ప్రతిభపై పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ రాంబాబు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులను ప్రశంసించారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో రాణించటాన్ని అభినందించారు.

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

విశాలాంధ్ర-లింగపాలెం: గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని ప్రతి విద్యార్థి వీటిని వినియో గించుకోవాలని తహసి ల్దార్ నజీమ్ తెలిపారు. లింగపాలెం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసిల్దార్ మాట్లాడుతూ గ్రంథాలయాల ఆవశ్యకతను వివరించారు. గ్రంథాలయాలకు వెళ్లి ఎందరో ఉన్నతులుగా ఎదిగారని తెలిపారు. గ్రంథాలయాలకు వెళ్ళటం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. గ్రంథాలయాలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని ఈ సందర్భంగా వివరించారు. లింగపాలెంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించే చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయానికి సొంత భవనం లేకపోవడం వల్ల పడుతున్న ఇబ్బందులను తహసిల్దార్ గుర్తించి స్థలం కేటాయిస్తామని తెలిపారు. స్థలం కేటాయిస్తే గ్రంథాలయ నిధుల ద్వారా భవన నిర్మాణం చేపడ తారని గ్రంథాలయ అధికారి లతీఫ్ తెలిపారు. ముగింపు ఉత్సవంలో భాగంగా వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు.

సుబ్బారావును పరామర్శించిన కళింగ లక్ష్మణరావు

విశాలాంధ్ర-పెంటపాడు : మండలం లోని ఆకుతీగపాడు గ్రామానికి చెందిన కొయ్యా సుబ్బారావు గ్రామ మాజీ సర్పంచ్‌గా, మాజీ ఎంపీటీసీగా విధులు నిర్వహిం చారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్య బారిన పడ్డారన్న విషయం తెలుసు కొన్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు ఇంటికి వెళ్లి

ఆయనను పరామర్శించారు. ఆపై ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

అందజేత (1వ పేజీతరువాయి)

ఛాంబర్‌లో బాధిత కుటుంబ సభ్యులకు 12.64 లక్షల రూపాయల చెక్కులను కలెక్టరు అందచేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ జూన్ 12 వ తేదీన కువైట్ మాంగాఫ్ సూపర్ మార్కెట్ లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో పెరవలి మండలం అన్నవరప్పాడుకు చెందిన మృతుడు మీసాల ఈశ్వరుడు సతీమణి మీసాల చిట్టి కాసులకు, ఖండవల్లికి చెందిన మృతుడు మొల్లేటి సత్యనారాయణ సతీమణి మొల్లేటి అనంతలక్ష్మిలకు ఒక్కొక్కరికి రూ. 12 లక్షల 64 వేల రూపాయల చొప్పున రు. 25 లక్షల 28 వేలు చెక్కుల రూపంలో అందజేశామన్నారు. కేంద్ర విదేశీ వ్యవహారాల చొరవతో ఆమేరకు కువైట్ ప్రభుత్వం ప్రకటించిన పరిహారం అందజేసినట్లు తెలిపారు.

సాధించాలి (1వ పేజీతరువాయి)

హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగవుతుందన్నారు. ఆయిల్ పామ్ దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి దేశాన్ని తీసుకువెళ్లేందుకు రైతులు కృషి చేయాలన్నారు. ఏలూరు జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు నీటి లభ్యత, వాతావరణం, భూసారం వంటి అనుకూలమైన అంశాలు ఉన్నాయని, వీటిని ఉపయోగించుకుని మరింత అధిక విస్తీర్ణంలో ఆయిల్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. ఆయిల్ పామ్ సాగులో కోకో, బ్లాక్ పెప్పర్ వంటి అంతర పంటల సాగు ద్వారా రైతులు అధిక దిగుబడి సాధించవచ్చన్నారు.

ఉద్యానవన రైతులకు సాగులో యాంత్రీకరణతో పాటు డ్రిప్, మైక్రో ఇరిగేషన్ వంటి ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో రైతులు తెలియజేసిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్. రామ్మోహన్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ ఉత్పత్తిలో ఏలూరు జిల్లా దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, జిల్లాలో జరుగుతున్నా ఆయిల్ పామ్ సాగు విధానాన్ని దేశంలోని అన్ని ప్రాంతాలలోను పాటిస్తూ అధిక దిగుబడి సాగిస్తున్నారన్నారు. అనంతరం ఆయిల్ పామ్ అధిక దిగుబడి సాధనకు కృషిచేసిన రైతులు, శాస్త్రవేత్తలను సన్మానించి మెమెంటోలను జిల్లా కలెక్టర్ అందజేశారు.

కార్యక్రమంలో సీనియర్ ప్రోగ్రామ్మె మేనేజర్ హిమాంశు, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారి రవికుమార్, ఆయిల్ పామ్ రెసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డా. కె. సురేష్, ప్రిన్సిపాల్ సైంటిస్ట్‌లు డాక్టర్ టి. సుశీల, డాక్టర్ ఎం.వి. ప్రసాద్, డాక్టర్ పి. మాధవీలత, డాక్టర్ గోవర్దన్, డాక్టర్ ఎన్ .బి.వి. చలపతిరావు, గోద్రేజ్ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ జి. మురళీధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యానవనల పెంపకం, డ్రిప్, మైక్రో ఇరిగేషన్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, తదితర అంశాలపై ఉద్యానవన, మైక్రో ఇరిగేషన్ శాఖలు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను కలెక్టర్ పరిశీలించారు.

కళకళ (1వ పేజీతరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటిం చారు. దీంతో ప్రైవేటు మద్యం షాపులలో ఎమ్మార్పీకే మద్యం అమ్ముతున్నారు. బార్ల విషయానికొస్తే ఎమ్మార్పీకి ప్రభుత్వం నుంచి మద్యం కొనుగోలు చేయాల్సి ఉంది. ఎమ్మార్పీ ధరకు కొనుగోలు చేసి అధిక ధరలకు మద్యం విక్రయం చేస్తూ లాభార్జనకు పాల్పడేవారు. ఉదాహరణకు కొవ్వూరులో 150 రూపాయలు విలువగల క్వార్టర్ బాటిల్‌కు అదనంగా 50 నుంచి 60 రూపా యల వరకు బార్ల నిర్వాహకులు వసూలు చేసేవారు. ఇదేమని మందుబాబులు అడిగితే ఇష్టం ఉంటే తాగు లేకపోతే వెళ్ళు అనే సమాధానం చెప్పేవారు. ఇప్పుడు ప్రైవేటు మద్యం దుకాణాలు ఏర్పాటు కావడంతో అదే క్వార్టర్ బాటిల్ ధర రూ. 200 నుంచి 170 రూపాయలకు విక్రయిస్తున్నారు. గతంలో కంటే ఇప్పుడు 30 రూపాయల నుంచి 40 రూపాయల వరకు ధర తగ్గించి విక్రయిస్తున్నారు. కొవ్వూరు మద్యం దుకాణాల వద్ద బహిరంగ మద్యపాన సేవనం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద బహిరంగంగా మద్యం సేవిస్తే పోలీసులు వారిని పట్టుకుని కోర్టులో హాజరు పరిచి జరిమానా విధించే విధంగా చర్యలు తీసుకునేవారు. ఇప్పుడు ప్రైవేట్ మద్యం దుకాణాలు కావడంతో మందుబాబులు బహిరంగంగా మద్యం తాగినా చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. దీంతో మందుబాబులు రెచ్చిపోయి మరీ తాగి ఘర్షణకు దిగుతున్నారు. మద్యం దుకాణాల వద్ద మందు తాగాలంటే గతంలో పర్మిట్ రూముల పేరిట ప్రభుత్వానికి సొమ్ములు చెల్లించి అనుమతులు తీసుకునేవారు. ఇప్పుడు పర్మిట్ రూములకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో అనధికారికంగా బ్రాందీ షాపుల వెనకాలే పెద్దపెద్ద షెడ్డులను శాశ్వత పద్ధతిలో నిర్మిస్తున్నారు ముఖ్యంగా కొవ్వూరు పెట్రోల్ బంకుల పక్కన ఉన్న మద్యం షాపు వెనకాల అల్యూమినియం రాడ్లులతో పెద్ద షెడ్ ని నిర్మిస్తున్నారు. అవేమీ పోలీసు శాఖకు గానీ, ఎక్సైజ్ శాఖకు గాని కనిపించడం లేదు. బ్లాక్ మార్కెట్ విక్రయాలు జోరు.. గతంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉన్న సమయంలో రెండు లేదా మూడు కంటే బాటిళ్లను అమ్మేవారు కాదు. ఇప్పుడు ప్రైవేట్ మద్యం దుకాణాలలో మందుబాబులకు ఎన్ని కావాలో అన్ని విక్రయిస్తున్నారు. దీంతో బ్లాక్ మార్కెట్లో అమ్మేవారు కొంతమందిని దుకాణాల వద్దకు పంపించి మద్యం బాటిళ్లను రప్పించుకుంటున్నారు. ఉదయం 10 గంటల వరకు మద్యం షాపులు తెరవకూడదన్న నిబంధన ఉండటంతో బ్లాక్ మార్కెట్ దారులు ఉదయం ఐదు గంటల దగ్గర నుంచి పలు సెంటర్లలో బాటిల్‌కి 50 రూపాయలు అదనంగా వేసి విక్రయాలను కొనసాగిస్తున్నారు. ఉదయం 7 గంటలకు ఆయా సెంటర్లకు వచ్చే బంటా మేస్త్రీలు, తాపీ పనికి వెళ్లేవారు ఇతర పనులకు వెళ్లేవారు బ్లాక్ మార్కెట్ దారులను ఆశ్రయించి మద్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ఫుల్‌గా తాగిన మందుబాబులు ఉదయాన్నే ఆయా సెంటర్లకు వచ్చి హ్యాంగ్ ఓవర్ పోవడానికి బ్లాక్ మార్కెట్ దారులను ఆశ్రయిస్తున్నారు. దీంతో వారికి మూడు బాటిళ్లు ఆరు గ్లాసులు మాదిరిగా లాభాలు వస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులకు కనిపించకపోవడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి.

మూడేళ్ల చిన్నారి ఇండియన్ బుక్ ఆఫ్ ది రికార్డ్

విశాలాంధ్ర -భీమవరం టౌన్: తెలుగులో చెప్పే పదాలకు ఇంగ్లీషులోచెప్పడం, ఇంగ్లీషులో అడిగిన పదాలకు తెలుగులో సమాధానం చెప్పడం, 500 పదాలకు కేవలం 20 నిమిషాల్లో చెప్పడం

మూడేళ్ల పాపకి సాధ్యపడింది. ఇటువంటి మేధస్సు కలిగిన పాప మాట్లాడే మాటలను,తన తల్లిదండ్రులు వీడియో తీసి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు కి మెయిల్లో పంపగా వారు చిన్నారి మేధాశక్తిని చూసి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో ఎంపిక చేసినట్లు తమ ఫోన్‌కి మెసేజ్ రావడంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండాపోయింది. వివరాల్లోకి వెళితే కాళ్ల మండలం బెల్లనపూడి గ్రామానికి చెందిన శివ సత్యనారా యణ, నవ్యశ్రీ దంపతుల రెండవ కుమార్తె మూడేళ్ల జెస్సిక తేజ తన రెండవ ఏట నుండి ఇంగ్లీష్ తెలుగు పదాలు నేర్పించినప్పుడు స్పష్టంగా మాట్లాడటంతో, దగ్గరలో ఉన్న అంగన్వాడి సెంటర్ నుండి బుక్స్ రప్పించి నేర్పించామన్నారు. దీంతో తెలుగులో అడిగిన పదాలకు ఇంగ్లీషులో అనువదించడం చూసి వీడియో తీసి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డింగ్‌కు పంపగా చిన్నారి మేధస్సును చూసి అక్టోబర్ 20న నేషనల్ బుక్ ఆఫ్ ద రికార్డులో సెలెక్ట్ అయ్యిందని తన ఫోన్‌కి మెసేజ్ రావటమే కాకుండా, ఇండియన్ బుక్ ఆఫ్ ది రికార్డ్ అవార్డు,సర్టిఫికెట్, పోస్టల్ ద్వారా తమకు రావటం చాలా ఆనందదాయకం అన్నారు .జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాప కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన చిన్నారిని కలెక్టర్ నాగరాణి అభినందించారు.

విద్యార్థులకు బహుమతి ప్రదానం

విశాలాంధ్ర- పాలకోడేరు : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా పాలకోడేరు మండలం గొల్లలకోడేరు శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో

గెలుపొందిన వారికి గురువారం పాలకోడేరు మండల విద్యాశాఖ అధికారి ఎం వి ఎన్ శ్రీమన్నారాయణ, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ శ్రీరామ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీఎస్ రాజు చేతుల మీదగా బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జి బాలరాజు మాట్లాడుతూ గత వారం రోజులుగా విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించుటకు వివిధ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న గ్రంథాలయ అధికారిని అభినందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డ్రిల్ మాస్టర్ జి.సూర్యనారాయణ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రిటైర్డ్ రెవిన్యూ అధికారి మృతి

విశాలాంధ్ర-లింగపాలెం: కొత్తపల్లికి చెందిన పూర్వ కరణం బాలకృష్ణ త్రినాథశర్మ (93) వివిధ గ్రామాలలో గ్రామ రెవిన్యూ అధికారిగా పనిచేసి వయోభారంతో మృతి చెందారు. రెవిన్యూ శాఖలో సీనియర్ ఉద్యోగి. గ్రామంలో పెద్ద వ్యక్తిగా పేరున్న ఈయన మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. లింగపాలెం తహసిల్దార్ నజీమ్ త్రినాథశర్మ పార్థివ దేహానికి నివాళు లు అర్పించారు.



జడ్పిటిసి,ఎంపీటీసీ దంపతులు హరినాథరాజు, లలిత సర్పంచ్ గుర్రాల సత్యనారాయణ కృష్ణకుమారి, గ్రామ రెవిన్యూ అధికారి రాంబాబు, గ్రామ పెద్దలు కొటగిరి పాపారావు, చాక మూడి శ్రీను, పొన్నగంటి గణేష్, అబ్బూరి శివరామయ్య తదితరులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఈయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈయన సతీమణి ఆరేళ్ల క్రితం మృతి చెందారు.

ఆర్టీసీని అభివృద్ధి బాటలో నడిపిస్తాం

చైర్మన్ అప్పలనాయుడు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ఆర్టీసీ సంస్థను బలోపేతం చేసి లాభాల బాటలో నడిపించేందుకు ఎంపీ, ఎమ్మెల్యేల సమన్వయంతో ముందుకు సాగుతానని విజయవాడ రీజియన్ జోన్ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు చెప్పారు. గురువారం ఏలూరులోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడ రీజనల్ జోన్ చైర్మన్‌గా బాధ్యతలను ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ కొనకళ్ల నారాయణరావు చేతుల మీదుగా స్వీకరించడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. విజయవాడలో తన ప్రమాణ స్వీకారానికి వచ్చిన ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జనసేన పార్టీకు చెందిన పలు నియోజకవర్గాల ఇన్చార్జిలు తదితరులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. విజయవాడ రీజియన్ పరిధిలోని ఏడు జిల్లాల్లో ఉన్న మంత్రులు, ఎనిమిది మంది ఎంపీలు, ఎమ్మెల్యేలను ఎప్పటికప్పుడు సమన్వయ పరుచుకుంటూ ముందుకు సాగుతానన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, తూర్పుగోదావరి జిల్లాలో డివైడ్ అయిన ఏడు జిల్లాలకు సంబంధించిన ఆర్టీసీ ఆస్తుల పరిరక్షణకు, ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేస్తానన్నారు.

పాత బస్టాండ్ సిగ్నల్ పాయింట్ క్రమబద్ధీకరించండి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : నగరంలోని పాత బస్టాండ్ వద్ద గల సిగ్నల్ పాయింట్ క్రమబద్ధీకరించాలని కోరుతూ ఏలూరు ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.లక్ష్మణరావుకు ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏలూరు జిల్లా కమిటీ తరపున చక్రాల అమర్ కుమార్, జె. గోపి, అద్దాల రాజు వినతి పత్రాన్ని అందజేశారు. పాతబస్టాండ్ వద్ద గల సిగ్నల్ పాయింట్ జీబ్రా లైన్, స్టాఫ్ లైన్ మధ్య దూరం దాదాపు 20 మీటర్లు ఉండడంతో వాహనదారులు గమనించకుండా ఇ-చలానాలకు బలైపోతున్నారని తెలిపారు. పాత బస్టాండ్ సిగ్నల్ పాయింట్ వద్ద ఉన్న జీబ్రా లైన్, స్టాప్ లైన్, సీసీ కెమెరాలు క్రమబద్ధీకరించి వాహనదారుల ఇ-చలానాల నుండి విముక్తి కల్పించాలని కోరారు. ఏలూరు నగరంలో దాదాపు 6000 మంది ఆటో డ్రైవర్లు ఇ-చలానాలు బాధితులుగా ఉన్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తెలంగాణ తరహాలో ఇ-చలానాలకు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా నామమాత్రపు రుసుముకు ఇ-చలానాలను రద్దు పరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ఎస్.లక్ష్మణరావు సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

నాస్కంతో ఎస్.ఆర్.కె.ఆర్ ఎంఓయు

విశాలాంధ్ర -భీమవరం: విద్యార్థుల వినూత్న ఆలోచనలను స్టార్టప్‌లుగా మార్చేం దుకు, సాంకేతిక సహాయం పొందేం దుకు నాస్కం ఫౌండే షన్‌తో ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎంఓయు కుదుర్చుకున్నది. ఇందుకు సంబంధించిన పత్రాలను నాస్కం ఫౌండేషన్ ఇన్నోవేషన్ మేనేజర్ ఆల్బర్ట్ డైలాన్ కొర్రియా, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.హెచ్.వి.ఎస్ రామకృష్ణంరాజు మార్చుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు మాట్లాడుతూ నాస్కం ఫౌండేషన్ తో ఎంఓయూ వలన విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి ఉన్నతమైన పరిశోధనాత్మక ఆలోచనలు వాస్తవ రూపంలో తీసుకువచ్చేందుకు, స్టార్టప్‌లు పెట్టేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డీన్ అకాడమిక్స్ డాక్టర్ వి.చంద్రశేఖర్, కళాశాల కార్పొరేట్ రిలేషన్స్ మేనేజర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యపరిచేవి కళారూపాలు

విశాలాంధ్ర -భీమవరం: ప్రజలను చైతన్యపరిచేవి ప్రజా కళారూపాలేనని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ అన్నారు. బాలల దినోత్సవం పక్షోత్సవాల్లో భాగంగా ప్రముఖ ప్రజా కళాకారుడు మ్యాజిక్ మురళి స్మారకార్థం గురువారం చినరంగనిపాలెం మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థులకు అభ్యుదయ గేయాల పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నేటి సమాజంలో ఇబ్బందులను ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చూపించాలంటే అవి ప్రజా కళ రూపాల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. నేటి యువతీ యువకులంతా ప్రజలను చైతన్య పరచడానికి ప్రజా కళారూపాలను ఆయుధంగా తీసుకోవాలన్నారు. ప్రజల మధ్యకెళ్లి కళారూపాలు ప్రదర్శించాలన్నారు. ప్రజల సమస్యలను ప్రతిబింబించే పాటలు నాటికలు బుర్రకథలు వీధి నాటకాలు, స్కిట్లు వంటి ప్రదర్శనల అవసరం నేడు ఎంతైనా ఉందన్నారు. కళా రంజని వ్యవస్థాపకులు జవ్వాది దాశరథి శ్రీనివాస్,స్కూలు హెడ్మాస్టర్ కోడి వెంకటరావు, ప్రజా కళాకారుడు చాన్ బాషా మాట్లాడుతూ ప్రజానాట్యమండలికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని స్వాతంత్ర్య పోరాటంలో ప్రజా కళాకారులు కళ కళ కోసం కాదు ప్రజల కోసం అని పనిచేశారని ఎందరో కళాకారులు సినీ నటులు గా కూడా మారారని ప్రజా నాట్యమండలి కళాకారులు ప్రజల కోసం పని చేస్తారని గుర్తు చేశారు. పోటీల్లో గెలుపొందిన పి.సునీత, ద్వితీయ సిహెచ్ వాసవి కి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో టీచర్స్ శ్యామలరావు, సుమ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి

ఎస్పీ-అద్నన్ నయీన్ అస్మి

విశాలాంధ్ర- పాలకోడేరు : వార్షిక తనిఖీలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీన్ అస్మి గురువారం మండలంలోని పాలకోడేరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్లో గల వివిధ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై రౌడీ షీట్లు ఓపెన్ చేయాలని అన్నారు.సాధారణ ప్రజలు పోలీస్ స్టేషన్‌కి రావాలంటే భయపడకుండా ఉండేలా పోలీసులు ప్రజలతో స్నేహపూర్వక వాతావరణం కలిగేలా ఉండాలన్నారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో యువత చెడు వ్యసనాలకు లోనై దొంగతనాలకు, డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నారని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. వివిధ స్కూళ్ల వద్ద ఈవ్‌టీజింగ్ జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్సై రవి వర్మని ఆదేశించారు. కార్యక్రమంలో డి.ఎస్.పి ఆర్ జి, జయ సూర్య, భీమవరం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాసరావు, భీమవరం రూరల్ఎస్సై ఎం. వీర్రాజు, ఎస్సైలు ఎం.రవివర్మ, ఎన్. హరిబాబు, ఏఎస్ఐ మోహన్‌రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ అవకతవకలపై డిఎల్పీఓ విచారణ

విశాలాంధ్ర-టి.నరసాపురం: మండలంలోని బొర్రంపాలెం పంచాయతీలో అవకతవకలపై జంగారెడ్డిగూడెం డిఎల్పీఓ రజావుల్లా గురువారం విచారణ చేపట్టారు. బొర్రంపాలెం గ్రామ పంచాయతీలో అనేక అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని సర్పంచ్, కార్యదర్శి లక్షలాది రూపాయలు పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని విచారణ చేయాలని అదే గ్రామానికి చెందిన సామాజికవేత్త గుండె పాండురంగ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఏలూరు డిపిఓ ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం డిఎల్పీఓ స్థానిక సచివాలయంలో పిర్యాదు దారుడు, సర్పంచ్, పూర్వ కార్యదర్శులను విచారించి ఫిర్యాదులో అంశాలను చదివి వినిపించారు. పంచాయతీలో జరిగిన పన్నుల చెల్లింపులు అన్నింటినీ పూర్తి విచారణ చేపట్టేందుకు విచారణ కమిటీని నియమిస్తామని అనంతరం నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని అన్నారు. ఆక్రమణకు గురైన వాటర్ ట్యాంక్ స్థలాన్ని సర్వే చేయించి స్వాధీనపరచుకోవాలని ఆదేశించారు.

ఎక్సైజ్ కేసులో నలుగురు బైండోవర్

విశాలాంధ్ర- నూజివీడు : నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గతంలో నేరమునకు పాల్పడిన ముగ్గురిని 128 బి.ఎన్.ఎస్ ఎస్ యాక్ట్ పై మరొక వ్యక్తి పై 129 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ పై పై ఒక సంవత్సరం కాలపరిమితితో గురువారం నూజివీడు తహసిల్దారు ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా బైండోవర్ అయిన వారిని నూజివీడు తహశీల్దార్ ఈ సంవత్సర కాలంలో మరలా నేరములకు పాల్పడితే లక్ష జరిమానా, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను రద్దు చేస్తామని హెచ్చరించారని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మస్తానయ్య తెలిపారు. .నూజివీడు మండలం మిర్జాపురం గ్రామానికి చెందిన మండపాక సుభాష్ చంద్రబోస్,బెజవాడ సాంబశివరావు, పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రెడ్డి కౌసల్య, బత్తుల వారి గూడెం గ్రామానికి చెందిన అంచెన శివయ్య తహసీల్దార్ ఎదుట బైండోవర్ అయ్యారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మస్తానయ్య మాట్లాడుతూ నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన, నాటు సారాయి తయారుచేసిన, అమ్మినా నేరమని, కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు.

జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - వేలేరుపాడు : జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని గిరిజన సంక్షేమ పరిషత్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుడియం శివరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జీఎస్పీ నాయకులు బంధం ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అసెంబ్లీలో జీవో నెంబర్ మూడు గురించి మాట్లాడటంపై కృతజ్ఞతలు తెలియజేశారు. సుప్రీంకోర్టు జీవో నెంబర్ మూడును రద్దు చేయడం వలన గిరిజన యువత ఎంతో నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలకు అన్యాయం జరగకుండా ఆనాటి ఎన్టీ రామారావు ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ మూడు మళ్లీ తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పైడా రమేష్, మిరియాల శ్రీనివాసరావు, తెల్లం వినోద్ కుమార్, పురెం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన చదరంగం పోటీలు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : మాస్టర్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏపీ స్టేట్ అండర్ 13 ఓపెన్ అండ్ బాలికల చదరంగం పోటీలు గురువారం ముగిసాయి. విజేతలకు ఆంధ్ర చెస్ అసోసియేషన్

చైర్మన్ కెవి శర్మ రాష్ట్ర కార్యదర్శి కే జగదీష్ వైస్ చైర్మన్ సిహెచ్ ఏ ఆర్ కే వర్మ ఈ పోటీలు స్పాన్సర్ సింగం సుబ్బారావు ,దాట్ల జగన్నాథ రాజు ,చీఫ్ ఆర్బిటర్ ఫణి కుమార్ ,రామ సుబ్బారెడ్డి, కె ధనలక్ష్మి, టోర్నమెంట్ డైరెక్టర్ ఎస్ ఎస్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు 2025 జనవరిలో జరిగే జాతీయస్థాయి పోటీలో ఆంధ్ర తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. గెలుపొందిన క్రీడాకారులు అండర్ 13 ఓపెన్ విభాగంలో ప్రథమ స్థానం కొల్ల భవన్ ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ ,ద్వితీయ స్థానం హేమల్ వర్ధన్ నెల్లూరు డిస్ట్రిక్ట్ ,గర్ల్స్ విభాగంలో గొర్లెనైనా విశాఖపట్నం డిస్ట్రిక్ట్, ద్వితీయ స్థానం అమృత గుంతక ప్రకాశం డిస్ట్రిక్ట్ సాధించారు. తాడేపల్లిగూడెంకు చెందిన క్రీడాకారులు అండర్ సెవెన్ విభాగంలో ఏ. శశాంక్, పి. జోగేందర్ సత్తి రిత్విక్ రెడ్డి సాధించారు.జి సమిత కోమల్ నిఖిల్ లేఖనా జయశ్రీ బహుమతులు గెలుపొందారు.

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో సర్వీస్ పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లు అందరూ తమ వార్షిక ధ్రువీకరణ పత్రం (లైఫ్ సర్టిఫికెట్) తమ పింఛను కొనసాగింపునకు ప్రతి ఏడాది జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 మధ్య సంబంధిత ఉప ఖజానా కార్యాలయానికి సమర్పించాలని జిల్లా ఖజానా, లెక్కల శాఖాధికారి టి. కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వార్షిక ధ్రువీకరణ పత్రం జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా సంబంధిత ఉప ఖజానా కార్యాలయంలో, మీ సేవ కేంద్రాలు, బ్యాంకుల ద్వారా సమర్పించవచ్చన్నారు. పెన్షన్ దారులు తమ సొంత కంప్యూటర్, డివైజ్ లలో జీవన్ ప్రమాణ్ అప్లికేషన్ ఇన్ స్టాల్ చేసుకోవడం ద్వారా వారే స్వయంగా కూడా సమర్పించు కొనవచ్చునని తెలిపారు. 2025 సంవత్సరానికి చెందిన ఈ వార్షిక ధ్రువీకరణ పత్రాలు జనవరి 1, 2025 నుండి సమర్పించాలని, అంతకు ముందుగా సమర్పించినవి పరిగణనలోకి తీసుకోబడవని తెలిపారు. పింఛను దారులు విధిగా జనవరి 1 నుండి ఫిబ్రవరి 28 మధ్యలో సమర్పించాలన్నారు. ఈ విషయంలో ఏదైనా ఇబ్బందులుంటే పింఛనుదారులు సంబంధిత ఖజానా అధికారుల దృష్టికి తీసుకుని రావచ్చునని ఆయన తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కలిదిండి: ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థినీ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వి. వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం మండలంలోని కోరుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో ఉపయోగపడే డయల్ 112 వినియోగించుకోవాలని సూచించారు. ఈవ్ టీజింగ్ పట్ల మైనర్ బాలురు, బాలికలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారు డ్రైవింగ్ లైసెన్స్ పొంది హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. అనూష, మహిళా పోలీసులు ఎన్.నాగవెంకట సుధ, ఆర్.దుర్గ, హైస్కూల్ పధానోపాధ్యాయులు జి.ఏసురాజు, ఎం. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యులు రోగుల నమ్మకాన్ని చూరగొనాలి

కలెక్టరు చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ఏ ఒక్కరు అనారోగ్య కారణంగా అప్పులపాలు కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వ వైద్యులు బాధ్యతాయుతంగా వైద్య సేవలను అందించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. గురువారం త్యాగరాజు భవనంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖల అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశా నికి కలెక్టరు అధ్యక్షత వహించారు. మండలాల వారీగా వైద్యఆరోగ్య, ఐసిడియస్ శాఖల పనితీరు టార్గెట్స్ ను సమీక్షించారు.

టార్గెట్స్ పూర్తి అవ్వని మండలాలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే నెలలో జరిగే సమావేశంలో టార్గెట్స్ పూర్తి చేయాలని, అలా పూర్తి చేయని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టరు హెచ్చరించారు. గర్భిణీలకు పౌష్టికాహారం అందించినట్ల యితే ఆరోగ్యవంతమైన శిశువులు జన్మిస్తారని మంచి ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడు తుందన్నారు. వారు మంచి పౌరులుగా ఎదిగి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు చేసే అవకాశం కలుగుతుందన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల ఐదు డెలివరీలు, మూడు వేలు అవుట్ పేషెంట్లు, ఇన్ పేషంట్లను మరింత పెంచాలన్నారు. మూడు ఏళ్లు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి విద్యాబుద్ధులతో పాటు ఆటపాటలను కూడా నేర్పించాలన్నారు.

సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మహేశ్వరరావు, జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజాతా రాణి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుధాలక్ష్మి, జిల్లా ఇన్చార్జి మలేరియా అధికారి డాక్టర్ యంగులాబ్ రాజ కుమార్, ఎన్టీఆర్ వైద్య సేవల కోఆర్డినేటరు డాక్టర్ యస్.కీర్తి కిరణ్, వైద్యాధికారులు, అంగన్వాడీ సిడిపివోలు, సూపర్వైజర్లు, జిల్లా ప్రజారోగ్య నర్సింగు అధికారి జి.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల అడ్డుకట్టకు బ్యాంకర్లు పోలీసులకు సహకరించాలి : ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : సైబర్ నేరాల అడ్డుకట్టకు బ్యాంకర్లు పోలీసులకు పూర్తి సహాయ సహకా రాలు అందించాలని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ చెప్పారు. కొంతమంది బ్యాంకర్లు సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైందన్నారు. అందువల్ల ఇకనుండి బ్యాంకర్లు సైబర్ నేరాల నిరోధానికి తప్పనిసరిగా పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. గురువారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన బ్యాంకర్ల అవగాహన సమావేశంలో ఏఎస్పి నక్కా సూర్యచంద్రరావుతో కలిసి ఎస్పీ కిషోర్ పాల్గొని మాట్లాడారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించే సమయాలలో సైబర్ నేరగాళ్లు ఎక్కడ నుంచి నేరాలు చేస్తున్నారని తెలుసుకోవడం చాలా కష్టంగా ఉందన్నారు. సైబర్ నేరగాళ్లకు కొన్ని బ్యాంకులు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లుగా పోలీసు వారి దర్యాప్తుల్లో తేలిందని ఇది సరైన పద్ధతి కాదన్నారు. సైబర్ నేరాలకు గురైన వ్యక్తులు వెంటనే 1930 వారికి సమా చారం అందిస్తే బాధితులకు న్యాయం జరుగుతుందనే అవగాహనను ప్రజలకు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిఎస్పి డి.శ్రావణ్ కుమార్, పోలవరం డిఎస్పి ఎం. వెంకటేశ్వరరావు, నూజివీడు డిఎస్పి కెవివిఎన్ బి.ప్రసాద్, ఎస్బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు, ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ వైవి.రమణ, ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, సైబర్ సెల్ ఎస్ఐ మధు వెంకట రాజా, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసులపై అవగాహన ఉండాలి

సిఐడి డి.ఎస్.పి శ్రీనివాస్

విశాలాంధ్ర-పోలవరం : ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలోని గిజనులకు, , దళితులకు చదువు లేకపోవడం,చట్టం తెలుసుకోలేక అన్యాయం జరిగిన ప్పుడు ప్రభుత్వ నుండి సహాయం పొందలేకపోతు న్నారని నేర పరిశోధనాశాఖ ఎ.పి. సి.ఐ.డి. డి.ఎస్.పి. వై శ్రీనివాసరావు అన్నారు. గురువారం కన్నాపురం అడ్డరోడ్ వద్దగల ఎస్.ఎస్.ఎస్.కల్యాణ మండపంలో ఎస్.సి,ఎస్.ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎ.పి. సి.ఐ.డి. ఎడిషనల్ డి.జి.పి. ఐ.ఎన్.ఆర్. రవిశంకర్అయ్య న్నార్,ఐ.జి.పి.వినీత్ బ్రిజ్ లాల్,అస్మఫర్హీన్ ఉత్తర్వుల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్ కులాలు,షెడ్యూలు తెగల అత్యాచార నిరోధక చట్టం,1989పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలియ జేశారు. చట్టాలపై అవగాహన పెంచుకుని అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. .ప్రభుత్వం ఎన్నో సదుయాలను, సౌకర్యాలను, చట్టాలను ఎస్సీ, ఎస్టీలకు కల్పించిందని పోలవరం తహసిల్దార్ సాయి రాజు వివరించారు. 1989 లో వచ్చిన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం అనేక మార్పులు చేసి నిర్వీర్యం చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర అదివాసీ జె.ఎ.సి. వైస్ ప్రెసిడెంట్ మొడియం శ్రీనివాసరావు అన్నారు. గిజనుల ముసుగులో కొంతమంది గిరిజనేతరులు గిరిజనులకు అందవల సిన ఫలాలను పొందుతున్నారన్నారు. అడ్వొకేట్ సొబ్బన ఆనందరావు మాట్లాడుతు స్వతంత్రం వచ్చిన తర్వాత సమాజంలో అంటరానితనం నిర్మూలన పై ప్రొడక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్, అట్రాసిటీ యాక్ట్ చట్టాలను రుపొందిం చారని తెలియ పర్చారు. చట్టాలను సామాన్యులకు అర్థమయ్యే రీతిలో సరళీకృతమైన భాషలో పుస్తకాలు రావాలని సీని యర్ పాత్రికేయులు సొబ్బన రాజశేఖర్ బాబు చెప్పారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమం అనంతరం ఆన్లైన్ పేపర్ ద్వారా పరీక్ష నిర్వహించి విజేతలకు మెమోంటోలను, సర్టిఫికెట్లును అందజేశారు. తహసిల్దార్, ఎం.పి.డి.వో, అడ్వకేట్ ఆనందరావు, రాజశేఖర్ బాబు, మొడియం. శ్రీనివాసరావులను సి.ఐ.డి.శాఖ వారు సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పోలవరం డి.ఎస్.పి. ఎం వెంకటేశ్వరరావు ఎంపీడీవో చెరుకూరి శ్రీనివాసబాబు, సి.ఐ. పి. బాల సురేష్, ఎస్.ఐ. పవన్ కుమార్. సి.ఐ.డి. సి.ఐ.లు మేడిద కృపానందం,చింతపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA. No. 13 /2023 in OS.No.185/2012

Between :
Polu Srinivasulu Reddy ... **Petitioner**
And
Muppidi Sarojini and others ... **Respondents**

To.
R8. Kotha Bhanu Priya,
W/o Kotha Sivarama Krishna, 40 yrs,
R9. Kotha Hima Varshini,
D/o Kotha Sivarama Krishna, 15 yrs
R10. Kotha Abhishek Sai,
S/o Sivarama Krishna, 12 yrs, Respondent No. 8 to 10 is LRs of the 5th Defendant. Respondent No.s 9 & 10 is being Minors represented By their mother and guardian by 8th respondent
R 14. Kotha Anusha,
W/o Surya Prakash, 34 yrs,
R15. Kotha Karthikeya,
S/o Surya Prakash, 13 yrs,
R16. Kotha Vaishnavi, D/o Surya Prakash, 8 yrs, Respondent No. 14 to 16 is LRs of the 7th Defendant. Respondent No.15 & 16 is being Minors represented By their mother and guardian by 14th respondent all are resident of Jangareddigudem (V) (M), West Godavari District.

పై నంబరు దావాలో పై పిటిషనరు మీ మీద మరియు మరికొందరి మీద పై దావ లోని **5వ మరియు 7వ ప్రతివాదులు** మరణించినందున మిమ్మలను వారసులుగా చేర్పించమని పై పిటిషను దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం **తే 25-11-2024** దికి వాయిదా అయ్యిఉన్నది. సదురు విషయంపై మీకు ఎలాంటి అభ్యంతరములున్న ఎడల పై కోర్టు వారి ఎదుట సదరు తేదీ **ఉదయం 10:30** గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకునేది లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలుసుకునేది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 25-11-2024

చక్కా బాల చెన్నయ్య, పెన్నా నాగరాజు, వాది తరపున అడ్వకేట్స్, ఒంగోలు, ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA. No. 12/2023 in OS.No.185/2012

Between :
Polu Srinivasulu Reddy ... **Petitioner**
And
Muppidi Sarojini and others ... **Respondents**

To.
R8. Kotha Bhanu Priya,
W/o Kotha Sivarama Krishna, 40 yrs,
R9. Kotha Hima Varshini,
D/o Kotha Sivarama Krishna, 15 yrs
R10. Kotha Abhishek Sai,
S/o Sivarama Krishna, 12 yrs, Respondent No. 8 to 10 is LRs of the 5th Defendant. Respondent No.s 9 & 10 is being Minors represented By their mother and guardian by 8th respondent
R 14. Kotha Anusha,
W/o Surya Prakash, 34 yrs,
R15. Kotha Karthikeya,
S/o Surya Prakash, 13 yrs,
R16. Kotha Vaishnavi, D/o Surya Prakash, 8 yrs, Respondent No. 14 to 16 is LRs of the 7th Defendant. Respondent No.15 & 16 is being Minors represented By their mother and guardian by 14th respondent all are resident of Jangareddigudem (V) (M), West Godavari District.

పై నంబరు దావాలో పై పిటిషనరు మీ మీద మరియు మరికొందరి మీద పై దావ లోని **5వ మరియు 7వ ప్రతివాదులు** మరణించినందున వారసుల పిటిషన్ సకాలంలో దాఖలు చేయనందున అబెట్మెంట్ ఆర్డరును రద్దు పరచమని పై పిటిషను దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం **తే 25-11-2024** దికి వాయిదా అయ్యిఉన్నది. సదురు విషయంపై మీకు ఎలాంటి అభ్యంతరములున్న ఎడల పై కోర్టు వారి ఎదుట సదరు తేదీ **ఉదయం 10:30** గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకునేది లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలుసుకునేది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 25-11-2024

చక్కా బాల చెన్నయ్య, పెన్నా నాగరాజు, వాది తరపున అడ్వకేట్స్, ఒంగోలు, ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA. No. 11 /2023 in OS.No.185/2012

Between :
Polu Srinivasulu Reddy ... **Petitioner**
And
Muppidi Sarojini and others ... **Respondents**

To.
R8. Kotha Bhanu Priya,
W/o Kotha Sivarama Krishna, 40 yrs,
R9. Kotha Hima Varshini,
D/o Kotha Sivarama Krishna, 15 yrs
R10. Kotha Abhishek Sai,
S/o Sivarama Krishna, 12 yrs, Respondent No. 8 to 10 is LRs of the 5th Defendant. Respondent No.s 9 & 10 is being Minors represented By their mother and guardian by 8th respondent
R 14. Kotha Anusha,
W/o Surya Prakash, 34 yrs,
R15. Kotha Karthikeya,
S/o Surya Prakash, 13 yrs,
R16. Kotha Vaishnavi, D/o Surya Prakash, 8 yrs, Respondent No. 14 to 16 is LRs of the 7th Defendant. Respondent No.15 & 16 is being Minors represented By their mother and guardian by 14th respondent all are resident of Jangareddigudem (V) (M), West Godavari District.

పై నంబరు దావాలో పై పిటిషనరు మీ మీద మరియు మరికొందరి మీద పై దావ లోని **5వ మరియు 7వ ప్రతివాదులు** మరణించినందున మిమ్మలను వారసులుగా చేర్చుటకు 502 రోజులు ఆలస్యము జరిగినందున సదరు ఆలస్యంను మన్నించమని పై నంబరు పిటిషను దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం **తే 25-11-2024** దికి వాయిదా అయ్యిఉన్నది. సదురు విషయంపై మీకు ఎలాంటి అభ్యంతరములున్న ఎడల పై కోర్టు వారి ఎదుట సదరు తేదీ **ఉదయం 10:30** గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకునేది లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలుసుకునేది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 25-11-2024

చక్కా బాల చెన్నయ్య, పెన్నా నాగరాజు, వాది తరపున అడ్వకేట్స్, ఒంగోలు, ప్రకాశం జిల్లా

ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు 'విజన్' చేయూత

విశాలాంధ్ర - కాకినాడ : రమణయ్యపేటలో అడ బాల ట్రస్టు కార్యాలయ ంలో లయన్స్ క్లబ్ కాకి నాడ విజన్ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధి గ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన సంపాదనపరుడు ప్రాణాంతక వ్యాధి గ్రస్తుడైతే దాని ప్రభావం మొత్తం కుటుంబం పై పడుతుందన్నారు. వారిని ఆదుకోవాలనే దృక్పథంతో ప్రతినెలా నిత్యవసర సరుకులు సమ కూరుస్తున్న లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ సభ్యుల సేవా నిరతి అభినంద నీయమని సుబ్బారావు తెలిపారు. క్లబ్ సభ్యులు, అడబాల రత్న ప్రసాద్, శ్రీవాణి, రాజా, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

అప్ లోడింగ్ విధానం ఇవోఆర్డీ పరిశీలన

విశాలాంధ్ర - పెదపూడి : గ్రామీణ అభివృద్ధిని పునర్జీ వంప చేయడానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన స్వర్ణ గ్రామపంచాయతీలో భాగంగా ఇవోఆర్డీ ఎంఎస్ఎన్‌రెడ్డి మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలు పరిశీలించారు. గురువారం ఎంఎస్ఎన్ రెడ్డి పంచాయతీలు పరిశీలించి సిబ్బందికి కొన్ని సందేహాలు నివృత్తి చేశారు. గొల్లలమామిడాడ-4 (పాటిమీద) సచివాలయం సందర్శించి అప్ లోడింగ్ విధానం పరిశీలించడం జరిగింది.

షాడో సెక్రటరీ
గడిచిన 12 ఏళ్లుగా ఇక్కడే తిష్ట

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రంప్రతి పాడు గ్రామ పంచాయతీలో పార్ట్ టైం ఉద్యో గిగా పనిచేస్తున్న వ్యక్తి గడిచిన 12 ఏళ్లకు పైబడి ఇక్కడే షాడో సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. గ్రామ పంచా యతీ కార్యాలయంలో ప్రజలకు ఏ పని కావాల్సిన సదరు షాడో సెక్రటరీ నిబంధనలు పెడతారు. ప్రజలకు పంచాయతీ నుంచి సేవలు అందాలంటే సదరు షాడో సెక్రటరీ చేయి తడపనిదే ప్రజలకు సేవలందే విషయంలో అడ్డంకులు సృష్టిస్తాడు. అధికారంలో ఏ పార్టీ ఉన్న గ్రామ పంచాయతీకి కొత్తగా ఏ సెక్రటరీ వచ్చిన సదరు షాడో సెక్రటరీ మాట వినేలా చేసుకో వడమే అతనికి వెన్నతో పెట్టిన విద్య. 2019 జగన్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత గ్రామ సచివాలయాల్లో, పంచాయతీ కార్యాలయంలో సరిపడా సిబ్బంది వచ్చిన సదరు వ్యక్తి తన స్థానం మాత్రం కదలకుండా ఇక్కడే ఉండిపోయేలా పూర్తి ఏర్పాట్లు చేసుకున్నాడు. పంచాయతీ సేవలు కోసం వచ్చే ప్రజలకు సెక్రటరీకి మధ్య వారధిగా ఉంటూ మామూళ్లు అందుకోవడంలో ఇతగాడు సిద్ధహస్తుడు. పంచాయతీలో పనికి పైన లేనిదే పని జరగదని ముందే చెప్పేస్తాడు. లేదంటే సేవలు కోసం వచ్చిన ప్రజలకు లొసుగులు అడ్డు చూపి లేని కాగితాలను తెమ్మంటాడు. ప్రత్తిపాడు గ్రామ పంచాయతీకి శనిలా దాపరించిన ఈ షాడో సెక్రటరీని విధుల నుంచి తొలగించి ప్రత్తిపాడు గ్రామ ప్రజలకు మేలు చేసిన వారు అవుతారని పలువురు కోరుకుంటున్నారు.

సామూహిక కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర - యానాం : యానాం ప్రాంతంలోన స్థానిక సుబద్ర నగర్‌లో కార్తీక మాసం సందర్భంగా మేడిశెట్టి గోవిందు, బేబీ సరోజినీ, మనికంఠ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు ,పరిసర ప్రాంతాల ప్రజలతో కలిసి కార్తీకమాసం పురస్కరించుకొని కార్తీక వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులు, గుత్తుల రామారావు, ఎస్ఆర్ఎమ్ టి మూర్తి, కాకి నాగేశ్వరరావు, నీలపల్లి ఎమ్‌పిటిసి దంగేటి సూరిబాబు, ప్రసాద్, సత్యనారాయణ, కడలి రామకృష్ణ, మేడిశెట్టి ప్రసాద్, కముజు గోపాలకృష్ణ, కల్కి మూర్తి, కడలి సుబ్రహ్మణ్యం, కర్నీడి ఈశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు శంకవరంలో కలెక్టర్ పర్యటన

కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ కాకినాడ జిల్లాలో ఈ నెల 22, 23 తేదీలలో శంఖవరం మండల లో వివిధ గ్రామాలలో పర్యటించనున్నట్లు కాకి నాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ జిల్లాలో ఈ నెల 22న ఉదయం 7.30నిమిషాలకు కాకినాడ నుంచి బయలుదేరి ఉద యం 10.00 గంటలకు శంఖవరం మండలంలో అనుమర్తి గ్రామానికి చేరుకుంటారని, అక్కడ గిరిజన ప్రజలతో ఇంట్రాక్ట్ అవుతారు. వారి సమస్యలు తెలుసు కుంటారు. అక్కడ నుండి బయలుదేరి శంఖవరం మండలం అవేల్లి గిరిజన గ్రామం చేరు కుంటారు. అక్కడ గిరిజన ప్రజలతో ఇంట్రాక్ట్ అవు తారు. అక్కడ గిరిజన ప్రజలు సమస్యలు తెలుసు కుంటారు. భోజన విరామం తర్వాత అక్కడ నుండి బయలుదేరి శంఖవరం మండలం ఒంద్రిగులల గ్రామం చేరుకుంటారు. అక్కడ గిరిజనులతో ఇంట్రాక్ట్ అయ్యి గిరిజనుల సమస్యల గురించి తెలుసుకుంటారు. అక్కడ నుండి సాయంత్రం నాలుగు గంటలకు బయలుదేరి కాకినాడలోని జేఎన్టీయూ గెస్ట్ హౌస్‌కి రాత్రి 7.00 గంటలకు చేరుకుంటారు. రాత్రి జేఎన్టీయూలో బస చేసి 23వ తేదీన ఉదయం 7.00 గంటలకు జేఎన్‌టీయు నుండి బయలుదేరి రౌతులపూడి మండలం పెద్దూరు ట్రైబల్ గ్రామానికి వెళ్లి అక్కడ గిరిజనులతో మమేకమవు తారు. సాయంత్రం నాలుగు గంటల నుండి నుండి 6 గంటల వరకు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 6.00 గంటలకు జేఎన్టీయూ గెస్ట్ హౌస్ నుండి బయలుదేరి రాత్రి 10 గంటలకు విజయవాడ చేరుకుంటారని కాకినాడ కలెక్టర్ అట్టి ప్రకటనలో తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

విశాలాంధ్ర - గండేపల్లి : ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కాకినాడ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశానుసారం పెద్దాపురం డీఎస్పీ డి శ్రీహరిరాజు, జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాసరావు, ఎస్ఐ గండేపల్లి యువి శివనాగ బాబులు విచ్చేసి సైబర్ నేరాలపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలిపారు. సమాజంలో జరిగే వివిధ సైబర్ నేరాలకు సంబంధించిన వీడియోలను విద్యార్థినీ, విద్యార్థులకు చూపిస్తూ అవగాహన కలుగజేశారు. ఇటువంటి సైబర్ నేరాలలో చిక్కుకునే వారందరూ కూడా ఎక్కువగా విద్యావంతులు, విద్యార్థులు ఉంటున్నారని వివరిస్తూ, వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలో తెలియజేశారు. కార్యక్రమంలో డైరక్టర్ మేనేజ్మెంట్ ఎంవి హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్ సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డా కె సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా జి నరేష్, సీనియర్ అధ్యాపకులు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పోషణ వాటిక కేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర - గోపాల పురం : పిల్లలకు, గర్భవతు లకు, బాలిం తలకు సంపూర్ణ ఆరోగ్య పోషణ, పరిరక్షణలో భాగంగా పోషణ వాటిక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఐసీడీఎస్, సీడీపీఓ కె. నాగలక్ష్మి తెలిపారు. ఇందులో భాగంగా గురువారం మండలం లోని బీమోల గ్రామపంచా యతీ పరిధిలో గల నాలుగు ఐసీడీఎస్ కేంద్రాల వద్ద పోషణ వాటిక కేంద్రాలను ఆమె ప్రారం భించారు. సీడీపీఓ నాగలక్ష్మి మాట్లాడుతూ తమ ప్రాజెక్టు పరిధిలో ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో సేంద్రియ ఎరువులతో పండించే ఆకుకూరలను కూరగాయలను పండించుట ద్వారా ఆరోగ్యవంత మైన సమాజానికి ఉపయోగించి పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచుటకు రూపొందిస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్లు పీవీ రమణ, విజయ్‌కుమారి, నాలుగు అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీలకు మహర్దశ

విశాలాంధ్ర - కాకినాడ : నిస్సహాయ స్థితిలో ఉన్న గ్రామ పంచాయతీలకు ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కృషితో ఉపాధి హామీ పథకం నిధులు, ఆర్థిక సంఘం నిధులు లభించడంతోపాటు ఆయన కుటుంబ సభ్యులు కూడా సొంత నిధులు అందించడం హర్షనీయమని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణ య్య పేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పంచా యతీలు స్వయం సమృద్ధి సాధించాలనే ఆశయ ంతో స్టాంప్ డ్యూటీ నిధులు కూడా విడుదల చేశారన్నారు. ఇటీవల వచ్చిన వరదల సమయంలో ఒక్కొక్క పంచాయతీకి రూ.లక్ష చొప్పున 400 పంచాయతీలకు పవన్ కళ్యాణ్ తన సొంత నిధులు రూ.4 కోట్లు అందజేశారని అన్నారు. జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు కుమార్తె నిహారిక ఒక్కొక్క పంచాయతీకి రూ.50 వేలు చొప్పున పది పంచాయతీలకు రూ.5 లక్షలు అందించారన్నారు. గ్రామాలకు జీవం పోసేలా పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా పవన్ కళ్యాణ్ అడుగులు వేస్తున్నారని అడబాల తెలిపారు.

ఇంటి వద్దే ఆరోగ్యపరీక్షలు

విశాలాంధ్ర-నల్లజర్ల: మండల వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు ఇంటిం టికీ వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులు ఆరా తీస్తూ పరీక్షలూ నిర్వహిస్తున్నారు. మీ ఇంటికి వస్తాం. మీ ఒంట్లో వ్యాధిని గుర్తిస్తాం అంటూ ప్రభుత్వం తాజాగా ప్రవేశ పెట్టిన ఎన్.సీ.డీ 3.0 కార్యక్రమంలో భాగంగా ప్రజలకు షుగర్, బీపీతో పాటు పలు రకాల వ్యాధులకు పరీక్షలు చేస్తు న్నారు. ఆరోగ్య అవగాహనతో పాటు ఇంటింటి సర్వే నిర్వహి స్తున్నారు. వారి కుటుంబ సమగ్ర సమాచారం, ఆరోగ్య పరంగా ఆ కుటుంబ చరిత్ర, వారి ఆహారపు అలవాట్లు, రక్త పోటు, మధుమేహం, హిమోగ్లోబిన్, నోటి క్యాన్సర్ తదితర పలు ఆరోగ్య సంబంధిత సమాచారాన్ని పూర్తిగా సేకరిస్తు న్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరి ఆరోగ్య సమాచారం సేకరించడమే కాకుండా వారికి ఎంతో సహనంతో ఆరోగ్య పరమైన సూచనలు, సలహాలను అందజేస్తున్నారు. ఈ ఆరోగ్య సర్వే వివరాలన్నింటిని ప్రత్యేకించి పొందుపరిచిన యాప్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేస్తున్నారు.డాక్టర్ గంగా ధర్ ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన ఎన్.సీ.డీ 3.0 సర్వే, ఇంటి వద్దే ఆరోగ్య పరీక్షల కార్యక్రమాలు నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సంపూర్ణ విజయవంతంగా సాగుతున్నాయని నల్లజర్ల పీ.హెచ్.సీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ తెల్లం గంగాధరరావు అన్నారు. గురువారం నాడా యన పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి కార్యక్రమం జరుగుతున్నా తీరుతెన్నులను పరిశీలించారు. ఈ కార్యక్ర మం సద్వినియోగం చేసుకోవాలని వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్ హితవు పలికారు.

సమాజ సేవతో ప్రత్యేక గుర్తింపు : సత్యనారాయణ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : సమాజ సేవ చేయడం ద్వారా సమాజంలో వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని శ్రీ సూర్య విద్యాసంస్థల అధినేత కొల్లుమళ్ల వీర వెంకట సత్య నారాయణ(వీరబాబు) పిలుపునిచ్చారు. ఈ మేరకు ఇటీవల శ్రీ శివానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని ఎర్రవరం గ్రామానికి సంబంధించిన శ్రీ సూర్యవిద్యా సంస్థల అధినేత కెవివి సత్యనారాయణను విద్య వినయ సంపన్న బిరుదుతో బుధ వారం సత్కరించారు. గురువారం ఉత్తరకంచి సర్పంచ్ మంతెన వెంకట రమణ, ప్రత్తిపాడు టీడీపీ పార్టీ నాయకులు యర్రా బత్తుల గోవింద నాయు డులు వీరబాబును ఆయన కార్యాలయంలో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఫార్మసి, ఆదిత్య డిగ్రీ కళాశాల ఫోరెన్సిక్ గ్రంథా లయ విభాగం, ఆధ్వ ర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తు న్నారు. ఈ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన క్విజ్ పోటీలు, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వ హించారు. వివిధ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి ప్రిన్సిపాల్ డా కె రవిశంకర్, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లు కల్పించాలి

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని చెముడు లంక గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలకు సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్లు కల్పించాలని బిఎస్పి కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షులు గుర్రపు కొత్తియ్య అన్నారు. పైన తెలిపిన అంశంపై ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు మండల ప్రజా పరిషత్, తాసిల్దార్ కార్యాలయాల్లో గురువారం వివిధ డిమాండ్లతో కూడా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఎంపీడీవో ఐ రాజు, డిప్యూటీ తాసి ల్దార్ సుబ్బరాజు సానుకూలంగా స్పందించారు. కొత్తియ్య మాట్లాడుతూ 1995లో చెముడులంక పంచాయతీని చొప్పెల్ల గ్రామం నుండి ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయటం జరిగిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు 30 సంవత్సరాల కాలపరిధిలో ఇతర సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు మాత్రమే సర్పంచులు, ఎంపీటీసీలుగా పనిచేశారన్నారు. గ్రామ మొత్తానికి ఓటర్ల శాతం 3800 పైబడి ఉన్నాయని అందులో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు సుమారుగా 400 మంది సభ్యులు ఉన్నారనిన్నారు. మొత్తం 12 వార్డులు ఉండగా ఎస్సీలకు ఒక వార్డు రిజర్వేషన్ మాత్రమే ఇచ్చారన్నారు. రాజకీయ సమానత్వం వల్లే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ వచ్చే స్థానిక ఎలక్షన్లలో సర్పంచ్, ఎంపీటీసీలకు ఎస్సీ రిజర్వేషన్, అలాగే జనాభా ప్రకారం ఎస్సీలకు రెండు వార్డులు కల్పించాలని కోరారు. బద్ద రాజు, గుర్రపు శ్రీను ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోరాటంతోనే ప్రభుత్వ ఉద్యోగుల హక్కుల సాధ్యం

విశాలాంధ్ర - గోపాలపురం : ప్రభుత్వ ఉద్యోగుల హక్కుల, డిమాండ్ల సాధనకై తరలి రావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వైస్ ప్రెసిడెంట్, డి శామ్యూల్ ఛాంబర్లిన్ పిలుపు నిచ్చారు.గురువారం మండల తాసిల్దార్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం. రాజమండ్రిలో డిసెంబర్ 14న జెకె గార్డెన్స్ కళ్యాణ మండపం జవహర్లాల్ నెహ్రూ రోడ్డు లో. జరిగే ఈ మహాసభకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె ఆర్ సూర్యనారాయణ పాల్గొంటారని తెలిపారు. మహాసభను విజయవంతం చేయాలని, ఉద్యోగుల డిమాండ్ల సాధనకై వేలాదిగా తరలి రవాలని ఉద్యోగ సంఘాలను కోరారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాల యంలో గోడ పత్రికను మండల తాసిల్దార్ సి హెచ్ విద్యా పతి ఆవిష్కరించారు. ఎం శ్రీనివాసరాజు, ఎం. కమల్, సుందర్, కే. ఎన్. రాజు, సునీత, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ పదవులు చేపట్టిన పలువురికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బిక్కవోలు : ఇటీవల వివిధ భాధ్యతలు చేపట్టిన పలువురిని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం గొల్లపూడి బిసి భవన్ లో రాష్ట్ర గవర ఫెడరేషన్, వెల్ఫేర్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, బిసి భవన్ లో రాష్ట్ర కొప్పు వెలమ వెల్ఫేర్, ఫెడరేషన్ చైర్మన్ పివిజి కుమార్, ఏపీ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ పీలా గోవిందు సత్యనారాయణను ఎమ్మెల్యే నల్లమిల్లి కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్సి272501

సవరణ

25.10.2024న విశాలాంధ్ర (తూర్పుగోదావరి ఎడిషన్) దినపత్రికలో ప్రచురించబడిన డిమాండ్ నోటీసులో రామకృష్ణ పసలపూడి (రుణగ్రహీత) (Lan A/c No. LP0000000040281) యొక్క ఆస్తి స్వాధీనత రకం తప్పుగా పేర్కొనబడినది. దయచేసి "లాంఛనప్రాయం"కి బదులుగా "భౌతికం" సరైన స్వాధీనత రకంగా చదువుకొనగలరు.
ఇతర నియమనిబంధనల్లో మార్పులేదు.

తేదీ: 22.11.2024
ప్రదేశము: తూర్పుగోదావరి

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

KAKINADA MUNICIPAL CORPORATION
'e' Procurement Notification

ROC. No.6115/2024/E2, Dt: 21-11-2024

Tenders invited through ap e-procurement platform for 11 works with an estimated contract value of **Rs. 64,78,616/-** from the eligible contractors in the following manner.

Eleven Works for an amount of Rs. 64,78,616/-

Last date and time for downloading bid documents : **Dt: 25-11-2024 upto 02-00 PM**
Last date and time for submission of bids : **Dt: 25-11-2024 upto 02-30 PM**

Tender Inviting Authority : **Commissioner, Municipal Corporation, Kakinada.** Mail : kkd mplcorp@yahoo.com, Call Centre Phone : 0884-2357722.

Further Details can be seen at 'e' procurement market place@ www.apeprocurement.gov.in

Sd/- Bhawna, I.A.S.,
Commissioner
Municipal Corporation, Kakinada

షష్టి పోస్టర్లు ఆవిష్కరించిన ఆలయ కమిటీ

విశాలాంధ్ర - రాజానగరం : మండల కేంద్రమైన రాజానగరంలోని శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 98వ షష్టి వేడుకలకు సంబంధించి ఆలయ కమిటీ, మండల ఆర్య వైశ్య సంఘం నాయకులు ఆధ్వర్యంలో షష్టి పోస్ట ర్లును గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 98వ షష్టి వేడు కలకు సంబందించి డిసింబర్ 7వ తేదీ నుండి 11 వ తేదీ వరుకు షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా శ్రీ లలితా విష్ణు సహస్రనామ పారాయణం, కోలాటం, స్వామీ వారి కళ్యాణం, నాదస్వర కచేరి, సినీ మ్యూజికల్ నైట్, ప్రభలు శూలాలు సంబరం, భజన, ఇంద్ర జాలం ప్రదర్శన, టాకింగ్ డాల్, శ్రీ రామాంజనేయ సాక్స్సో ఫోన్ కచేరి, మ్యాజిక్ షో, బాణ సంచ కాల్పులు, లైటింగ్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మండవిల్లి వెంకన్నబాబు, ఆర్యవైశ్య సంఘం గ్రామ అధ్యక్షులు సముద్రాల రాంబాబు, జిల్లా ఉపాధ్య క్షులు గ్రంధి నానబ్బులు, కంకటాల సత్యనారాయణ (సత్తి పండు), బలబద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం

- గైటట్ ఫార్మసీలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - రాజానగరం : ఒకరి రక్తదానం ఆపదలో ఉన్న మరో ముగ్గురికి ప్రాణదానం చేయవచ్చని రాజమహేంద్రవరం ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.సుజాత అన్నారు.జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొని మండలం లోని గైటట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాల నందు వికాస ఫార్మసీ కళాశాల మరియు గైటట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జరిగిన రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు మాట్లాడుతూ రక్తదానం చేసే వారు నిజ జీవితంలో హీరో కావచ్చు అన్నారు. రక్తదానం వలన కలిగే లాభాలు వివరించి, ఉన్న అపోహలు తొలగించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎండి. ధనరాజు మాట్లాడుతూ తరచుగా రక్తదానం చేసే వ్యక్తుల ఆదర్శ వ్యక్తిత్వం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో 22 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.డాక్టర్ ఎస్ రామచంద్రన్, ఎన్ఎస్ఎస్ పీవో షేక్ మీరా,అనిల్ కుమార్,ఎన్.మెహర్ సత్యవాణి, ఆర్.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

దాతల ఔదార్యం అభినందనీయం

విశాలాంధ్ర - గోపాలపురం : విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించే దాతల యొక్క ఔదార్యం అభినం దనీయమని ప్రిన్సిపాల్ టీ. ఉమాదేవి తెలిపారు. గురువారం స్థానిక బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల యందు రూ.25వేలు విలువ గల విద్యుత్ ఇన్వ ర్టర్ను 20 కుర్చీలను స్వర్గీయ మద్దిపాటి సత్య నారాయణ జ్ఞాపకార్ధం తన కుమారుడు మద్దిపాటి గంగరాజు అందించారు. ప్రిన్సిపాల్ ఉమాదేవి మాట్లాడుతూ సుమారు 650 మంది విద్యార్థులు గల ఈ గురుకుల పాఠశాలలో తరచూ విద్యుత్ అంతరాయం కలగడంతో విద్యార్థుల చదువులకు ఇతర కార్యక్రమాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తమ పాఠశా లకు ఇన్వర్టర్ను బహికరించిన మద్ది పాటి గంగరాజును వైస్ ప్రిన్సిపాల్ ఎన్. రాజేశ్వరి, తదితర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు అభినందించారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - సీతానగరం: ఉపాధ్యాయ ఎమ్ ఎల్ సి పోలింగ్ కేంద్రం తనిఖీ చేసిన రాజమహేంద్రవరం డివిజన్ సబ్ కలెక్టర్ కృష్ణ నాయక్. మండలంలో సీతానగరం గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్ ఎల్ సి పోలింగ్ కేంద్రం నెంబర్ 27ని సబ్ కలెక్టర్ తనిఖీ చేశారు. దీనిలో భాగంగా పోలింగ్ కేంద్రం వద్ద సదుపాయాలు, ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్ ఎల్ సి ఎన్నికల కొరకు ఒక పోలింగ్ కేంద్రని కేటాయించారు. ఈ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారు లను పోలింగ్ పై వివిధ విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి టి మూర్తి, సీనియర్ అసిస్టెంట్ శివ గోపాల్, వి ఆర్ ఓ అఖిల్, ఎంపిడిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సన్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక గ్రామపంచాయతీ సైనికులు అందిస్తున్న సేవలకు కృతజ్ఞతా భావంతో సన్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్తీక మాస పర్వదినం గురువారం స్పిరిచ్యువల్ సొసైటీ వ్యవస్థాపకులు విక్రమ్ ఆదిత్య సతీమణి భవాని, తల్లిదండ్రులు నల్లమిల్లి సత్తిరెడ్డి కృష్ణవేణి దంపతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనపర్తి అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - రంగంపేట : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అత్యంత ప్రసిద్ధిగాంచిన అనపర్తి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ పునః నిర్మాణ పదవ వార్షికోత్సవంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన అన్న ప్రసాదం వేలాది మంది భక్తులు స్వీకరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సబ్బెళ్ళ సత్యనారాయణ రెడ్డి, తేతలి త్రినాథ్ రెడ్డి, పత్తి వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు సత్తి వెంకట రామా రెడ్డి, తేతలి బులి గంగిరెడ్డి తదితరులు ఉన్నారు.

పశుగణనతో పాడి రైతులకు మేలు

జిల్లా వెటర్నరీ పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కే వెంకట్రావు

విశాలాంధ్ర - ఆలమూరు : సమగ్ర పశు గణనతో పశువుల ఆరోగ్యం, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా పాడి రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుంతోందని జిల్లా వెటర్నరీ పశు సంవర్ధక శాఖ అధికారి (డిఏహెచ్ఓ) డాక్టర్ కే వెంకట్రావు అన్నారు. మండలంలోని గుమ్మిలేరు, మోదుకూరు గ్రామాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పశుగణన కార్యక్రమాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ముందుగా సర్పంచ్ గుణ్ణం రాంబాబు, గ్రామ తెలుగుదేశం సీనియర్ నాయకులు ఈదల వీర్రాజు చౌదరి ఆయనను గ్రామంలోకి ఆహ్వానిస్తూ ఇండోర్ ప్లాంట్ అందించి ఘనంగా సత్కరించారు. జిల్లా అధికారి మాట్లాడుతూ పశుగణన కార్యక్రమం మంచి కార్యక్రమని దీనితో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, గుర్రాలు, పందులు తదితర 16 రకాల పెంపుడు జంతువుల సమాచారాన్ని సేకరించడం జరుగుతుందని, ఈ గణనలో భాగంగా పశువుల సమగ్ర సమాచారంతో పాటూ రైతులకు చెందిన వ్యవసాయ పరికరాల వివరాలను సేకరించడం మంచి పరిణామమన్నారు. ఈ సర్వేతో పాడి పరిశ్రమపై ఆధారపడి జీవించే వారి సంక్షేమం, అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు వీలుగా ఉంటుందన్నారు.అనంతరం మోదుకూరు గ్రామంలో గల సీతారామ సెమిన్ బ్యాంక్ను పరిశీలించారు. అలాగే పశుసంవర్ధక శాఖ ఏడి ఎల్ అనిత మాట్లాడుతూ మండలంలో 540 బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధిక టీకాలు అందుబాటులో ఉన్నాయని, 4 నెలల నుంచి 8 నెలల వయసున్న ఆవు, గేదె జాతి ఆడ దూడలకు టీకాలు వేయడం ద్వారా జీవితకాలం బ్రూసెల్లోసిస్ వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చని తెలియజేస్తూ, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

దుర్గాడ హైస్కూల్ భూమి ఆక్రమణ పై ఫిర్యాదు

విశాలాంధ్ర - పిఠాపురం : జనసేన అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదల పవన్ కళ్యాణ్ ప్రారంభించి ప్రతిరోజూ అమలు పరుస్తున్న జనవాణి కార్యక్రమంలో 1998వ సంవత్సరం నుండి పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థల వివాద విషయమై 21న బుధవారం ఉదయం మంగళగిరి జనసేన ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న జనవాణి కార్యక్రమంలో కాకినాడ పార్ల మెంటు సభ్యులు తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్, తదితర జనసేన నాయకులకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు గొల్ల ప్రోలు మండలం దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాతలు ఉచితంగా ఇచ్చిన భూమి కబ్జా విషయమై ఫిర్యాదు చేయడం జరిగింది. జ్యోతుల శ్రీనివాసు వద్ద ఫిర్యాదు తీసుకున్న కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ ఈ సమస్యను తక్షణమే ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళి దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూమి కబ్జా సమస్యను తక్షణం పరిష్కరించడం జరుగుతుందని తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ జ్యోతుల శ్రీనివాస్‌కు హామీ ఇచ్చారు.

వైసీపీ కార్యకర్తలకు అండగా పార్టీ

వైసీపీ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో వైస్సార్సీపీ కార్యకర్త తాటిపాక సతీష్ ఇటీవల అనారోగ్యానికి గురవ్వడంతో ఈ సందర్భంగా సతీష్‌ను ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు పలకరించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మురళి రాజు మాట్లాడుతూ వైసిపి పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటుందని కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన నేను అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో గ్రామ వైసిపి సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు, ఎంపీటీసీ దడాల సతీష్, నక్కా బాజీ, తాటిపాక కృష్ణ, పలివెల కొండలరావు, గంపల సత్తిబాబు, మరియు వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప అధ్యక్షాపరులకు ఇరుముళ్లు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి శ్రీ స్వామి అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం అయ్యప్ప అధ్యక్షాపరులకు ఇరుముడి కట్లు ప్రారంభం చారు. తెల్లవారుజాము నుండి ఉద యం ఎనిమిది గంటల వరకు దాదాపు 300 మంది అయ్యప్ప దీక్షాపరులు ఇరుముడులు కట్టించుకున్నారు. దేవరపల్లి ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో కూడా స్వాములు ఇరుముడి కట్టు కట్టించుకున్నారు గురు స్వాములు పొన్నాడ వెంకటరమణ నాగాచార్యులు జుట్ట నాగేశ్వరరావు నాగ రాజు ఇరుముడి కట్టారు. దేవరపల్లిలో అయ్యప్ప స్వామి గుడి వద్ద నుంచి మెరకవీధి శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ వద్ద నుండి అయ్యప్ప అధ్యక్షాపరులు శబరిమలై బయలుదేరి వెళ్లారు.

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

విశాలాంధ్ర - యానాం : యానాం నియో జకవర్గంలో ప్రపంచ మత్స్యకారుల దినో త్సవం ఘనంగా నిర్వహించారు. యానాం అగ్నికుల క్షత్రియ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక బెజవాడ గార్డెన్లోని అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యానాం మత్స్యకార నాయకుడు, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణా రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జీఎస్టిని నష్టపరిహారం తేవడంలో జరిగిన వివిధ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మత్స్య కారుల అభివృద్ధికి సంబంధించిన అంశాలను ఆయన వివరించారు. యానాం పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది మత్స్యకారులు పాల్గొన్నారు.

కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలోని వాకపల్లిలో కార్తిక వన సమారాధన గ్రామ సర్పంచ్ రొంగల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నాయుడు ముఖం వద్ద నిర్వహించారు. అనంతరం మహిళలు ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. పోతులూరు, వెంకటనగరం, చింత లూరు గ్రామాల భక్తులు ఈ వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని జాతీయ రహదారి పై ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గార సన్నీ అనే ఇంజనీరింగ్ విద్యార్థి తీవ్ర గాయాలపాలైయాడు. ఈ ప్రమా దానికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కాకినాడ జిల్లాలోని ఏలేశ్వరం గ్రామానికి చెందిన సన్నీ నన్నయ విశ్వవిద్యాలయంలోని వసతి గృహంలో ఉంటూ సివిల్ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం జాతీయ రహదారి పక్క నుండి రాజానగరం వైపు నుండి రాజమహేంద్రవరం వైపు స్నేహితులతో కలిసి నడుస్తూ వెళ్తుండగా ఏపీ05 బీసీ 8799 నంబర్ గల బైక్ పై పెద్ద పెద్ద పచ్చగడ్డి మోపులతో వెళ్తున్న బైక్ గడ్డి తగులుకుని సన్నీ రహదారిపై అదుపు తప్పి పడిపోయాడు.దీంతో కాకినాడ నుండి తెలంగాణా రాష్ట్రంలోని నల్గొండ వెళ్తున్న టిఎస్ 29 టీఏ 8485 నంబరు గల లారీ సన్నీ ఎడమ కాలుపై నుండి వెళ్లిపోవడంతో మోకాలు క్రింది భాగం నుజ్జునుజ్జు ఐపోయినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న వర్సిటీ సైన్స్ మరియు హ్యూ మానిటీ విభాగం హెడ్ కీర్తి మీరేట, సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించినా పలువివరాలు సేకరించారు. దీంతో నేను ఏ తప్పు చేయలేదు, సారి సేవ్ మీ మేడం అంటూ విద్యార్థి రోధిం చిన తీరు స్థానికులకు, స్నేహితులను కంటతడి పెట్టించింది. దీంతో ఆ మహిళ అధ్యాపకురాలు బాబునకు ఎం కాలేదు ధైర్యంగా ఉండు అంటు మనో ధైర్యాన్ని అందించారు. చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి 108 సహాయంతో తరలించారు. సంఘటన స్థలానికి రాజానగరం పోలీసులు చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నారు.ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

104 సిబ్బందిని ఆదుకోవాలని వినతి

విశాలాంధ్ర-అమలాపురం : 104 సిబ్బందిని ఆదుకోవా లని కోరుకుంటూ రాష్ట్ర 104 నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం ఉప్పలగుప్తం మండలం మునిపల్లి సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు, కుసుమ ఓం ప్రకాష్, డీఈఓ (104 ఎంఎంయూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి)కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారి యొక్క డిమాండ్స్ : అరబిందో యాజమాన్యం చెల్లించ వలసిన జీతాలు వెంటనే చెల్లించాలి. 104 సర్వీసులను గతంలో మాదిరిగా పీహెచ్సీల ద్వారా నిర్వహించాలి. ఇలా చేయటం వలన అయ్యే ఖర్చు 50,000 మాత్రమే అవుతుంది. 2020లో జాయిన్ అయినటువంటి ఉద్యోగస్తులకు జీవో నెంబర్ 7 ప్రకారం వేతనాలు చెల్లించాలి. 3 మూడు సంవత్సరాల నుండి వెయ్యాని ఇంక్రిమెంట్లు ఏరియాస్ రూపంలో చెల్లించాలి. సీనియర్ డ్రైవర్స్‌నీ ఇతర వైద్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో నియమించాలి. స్లాబ్ సిస్టం అమలు చేయాలి. పిఎఫ్ ఈఎస్ఐ యాజమాన్యం వాటా చెల్లించాలి. ప్రతి వాహనంకు ఫిట్ నెస్, ఇన్సూరెన్స్ చేయించవలెనని డీఈవో 104 ఎంఎంజె ఓం ప్రకాష్ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి ఓ ప్రకటన కోరారు.

పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలి

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రతి గ్రామంలో ఉన్న సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పార్కులు సమర్థ వంతంగా నడిపించాలని కార్యదర్శులకు ఎంపీ డీవో, ఇన్చార్జి డివిల్పిఒ ఐ రాజు ఆదేశించారు. మండలంలోని జొన్నాడ ఎస్డబ్ల్యుసిని ఆయన గురువారం క్షుణ్ణంగా పరిశీలిం చారు. గ్రామస్తులందరూ పారిశుద్ధ్య కార్మికులకు తప్పకుండా సహక రిం చాల న్నారు. అలాగే తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరణ దారు లకు అందజే యాలని సూచించారు. ఎస్డబ్ల్యూసిలో వర్మి కంపోస్ట్ తయా రీలో సూక్ష్మ దృష్టితో పనిచేయాలన్నారు. తయారైన వర్మి కంపోస్టును జాగ్రత్తగా సేకరించి కావల సిన వారికి విక్రయించాలన్నారు. కార్యదర్శి సుభాష్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పట్టణ పరిధిలో గల ఈదరపల్లి 33 కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో 8 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు దృష్ట్యా శుక్రవారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 6.00 గం టల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయము ఏర్పడుతుందని ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్, ఎం రవి కుమార్ తెలిపారు. **అంతరాయం కలిగే ప్రాంతాలు:** ఈదరపల్లి, ఆర్‌టీసీ బస్టాండ్, నారాయణపేట, కె అగ్రహారం, బ్యాంకు రోడ్, హైస్కూల్ రోడ్, సూర్య నగర్, వడ్డి గూడెం రోడ్, కాలేజీ రోడ్, సుబ్బరాజు స్ట్రీట్, తారకరామా నగర్, కంసాల కాలనీ, ఇందుపల్లి, సాకుర్రు, నడిపూడి, ఆర్ఆర్ నగర్, బండారులంక ఏరియాలు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

శెట్టిబలిజ వన సమారాధనకు కదలిరండి

విశాలాంధ్ర - అమలాపురం : ఈనెల 24న శెట్టిబలిజ కార్తీక వన సమారాధన. భారీ ఎత్తున జరుగుతుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. స్థానిక కొంకాపల్లిలోని సత్తెమ్మ చెట్టు ఆలయం వద్ద అమలాపురం శెట్టిబలిజ సంఘీయుల పాత్రికేయుల సమావేశం గురువారం జరిగింది. ఈ వనసమారాధన పార్టీలకు అతీతంగా జరుగుతుం దని, జిల్లాలోని శెట్టిబలిజ సంఘ పెద్దలు పిల్లి సుభాష్ చంద్రబోస్, చెల్లు బోయిన వేణు, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారా యణ, మంత్రి సుభాష్, రెడ్డి సుబ్రహ్మణ్యంతో పాటుగా మాజీ మంత్రులు, ఎంపిలు, అమలాపురం సంఘ నాయకులు పాల్గొంటా రని ఆయన తెలిపారు. గత సంవత్సరం జరిగిన వన సమారాధ నకు లక్ష మంది హాజరయ్యారని అంతకు మించి అధిక సంఖ్యలో శెట్టిబలిజ సంఘీయులు, మహిళలు, యువకులు ఈ వన సమారాధనకు రానున్నారని, దీనికి సంబంధించి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, వాహనాల నిలుపుదలకు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందని సత్యం తెలియజేశారు. ఈ సమావేశంలో మామిడిశెట్టి శివరామ ప్రసాద్, చెల్లుబోయిన రాంబాబు, రాయుడు సత్యరుషి, గుత్తుల శ్రీనివాస్, బొంతు సత్తిబాబు, దంగేటి శ్రీనివాసరావు, వాసంశెట్టి చినబాబు, దొంగ కుమార్‌లతో పాటుగా ఎస్ఏఫ్ యువత పాల్గొన్నారు.

వైభవంగా వన సమారాధన

విశాలాంధ్ర - రాజానగరం : మండలకేంద్ర మైన రాజా నగరంలో కోరేనా కోర్కెలు తీర్చే షిర్డీసాయిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ సాయిబాబా ఆలయం వద్ద, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వ ర్యంలో గురువారం నిర్వహించిన గాయత్రి హోమాన్ని భక్తిశ్రద్ధలతో భగవంతుని నామ స్మరాలతో వేద మంత్రాలు నడుమ నేత్రా పూర్వకంగా నిర్వహించారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటి బాబు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మోది సత్తిబాబు, ఎన్డీఏ కూటమి నాయకులు, వివిధ పార్టీల రాజ కీయ నాయకులు, మండల అధికారులు, భక్తులు పాల్గొని బాబావారిని దర్శిం చుకున్నారు. దీనిలో భాగంగా ఏర్పాటు చేసిన గాయత్రి హోమంలో అధిక సంఖ్యలో పాల్గొని హోమాలు చేపట్టారు. కార్యక్రమంలో సుమారు 6వేల మంది భక్తులు పాల్గొని బాబావారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మోడీ విధానాలపై సమరశంఖం పూరించండి

విశాలాంధ్ర-యానాం : ఈనెల నవంబర్ 26న దేశవ్యాప్త ఆందోళ లను జయప్రదం చేయాలని సీఐ టీయూ పిలుపు మేరకు యానాం ప్రజాసంఘాల ముఖ్య నాయకులు సమావేశం ఇళ్ల వాసు అధ్యక్షతన జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు నవంబర్ 26వ తేదీ దేశవ్యాప్త జిల్లా కేంద్రాల్లో ధర్నాలను యానాంలో కూడ జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు, దర్గా ప్రసాద్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ 10 ఏళ్ల పరిపాలనా కాలంలో రైతుల ఆత్మహత్యలు రెట్టింపు అయ్యాయని, ఉపాధి దొరక్క అసంఘటితరంగ కార్మికుల ఆత్మహత్యలు కూడా పెరిగాయని, పరిశ్రమల్లో కార్మికులు బానిసలకంటే దారుణమైన పని పరిస్థితులు ఉన్నాయని, ప్రతీరోజు ప్రమాదాలలో పదుల సంఖ్యలో కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం భారత దేశ యువతను పట్టి పీడిస్తుందని, ఇవేమీ పట్టని ప్రధాని మోడీ తాపీగా అదాని, అంబానిల సేవలో తరిస్తూ భారత ప్రజల కష్టాలను గాలికి వదిలేసి హిందూ, ముస్లిం పేరుతో మత రాజకీయాలకు పాల్పడుతూ బ్రష్టుపట్టిస్తున్నారని విమర్శించారు. సబ్బతి రాంబాబు, తిరికోటి శ్రీనివాసరావు, దాసరి రాజు, తాడిపల్లి మధుబాబు, పూడి సత్తిబాబు, పంపన మధుబాబు, శీలం దుర్గాప్రసాద్, వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

యువత చదువుపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-రాజోలు : విద్య అనేది వ్యక్తి యొక్క జీవి తాన్ని మారుస్తుంది. నేటి యువత వ్యసనాలకు బానిసలు కాకుండా చదువు పై దృష్టి పెట్టాలని మలికిపురం ఎస్ఐ సురేష్ సూచించారు. మలికిపురం ఏఎఫ్‌డీటీ జూని యర్ కాలేజ్ స్టూడెంట్ మీద జరిగినా దాడి గురించిగురువారం కాలేజిలో విద్యార్థి నాయకులు గణేష్ పోలిశెట్టి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. విద్యార్థులు మోటార్ బైక్స్ లైసెన్సు లేకుండా, అతి వేగంగా నడపరాదని, ప్రత్యేకించి ఆడపిల్లలు సోషల్ మీడియాలో మీ యొక్క ఫొటోస్, వీడియోస్, వ్యక్తిగత వివరాలు అప్లోడ్ చేయరాదని సూచించారు. ప్రిన్సిపల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థి సంఘ నాయకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగు, సాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టండి

కలెక్టర్ కె. వెట్రి సెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాలో రానున్న రబీ సీజన్ లో సాగునీటికి, వేసవిలో త్రాగునీటికి ఎటువంటి ఇబ్బం దులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఇరిగేషన్ శాఖాధికారు లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం ఏలూరు జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో రానున్న రబీ సీజన్లో పశ్చిమ డెల్టా ఆయకట్టు పరిధిలో 82 వేల 251 ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.రబీ సీజన్లో గోదావరి పశ్చిమ డెల్టా ఆయకట్టుకు, జిల్లాలో త్రాగునీటి అవసరాలకు 91.35 టీఎంసిల అవసరం అవుతుందని అంచనా కాగా, 68.40 టీఎంసీ లు లభ్యత ఉంటుందని అంచనా వేశామని, మిగిలిన నీటిని సీలేరు, ఇతర నీటి వనరుల ద్వారా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామన్నారు.రబీ పంకు సాగునీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొం దించుకుని పక్కాగా అమలు చేయాలన్నారు. పశ్చిమ డెల్టా ఆయకట్టు పరిధిలోని కాలువలకు 2025, ఏప్రిల్, 15వ తేదీన కాలువలు మూసి వేయాలని,తిరిగి 2025, జూన్, 1 వ తేదీన కాలువలకు నీటిని విడుదల చేయాలని సమావేశం తీర్మానించి ందన్నారు. మహాశివ రాత్రి సందర్భంగా బలివే పుణ్యక్షేత్రం నకు తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ నుండి 50 ఎంసీఎఫ్ టి నీటిని 5 రోజులపాటు సరఫరా చేయాలని నిర్ణయించామ న్నారు. ఈ సమా వేశంలో ఇరిగేషన్ ఎస్ఈ దేవప్రకాష్,ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రినాథబాబు, మత్స్య శాఖ జెడి నాగలింగా చార్యులు, వ్యవ సాయ, ఇరిగేషన్ శాఖల అధికారులు, ప్రభుతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : జిల్లాలో డిసెంబర్ 5వ తేదీన నిర్వ హించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావే శపు హాలులో గురువారం ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై ఎస్.పి. కె. ప్రతాప్ శివకిశోర్ తో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షిం చారు. కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లా డుతూ ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదా వరి జిల్లాల ఉపాధ్యాయ నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు డిసెంబర్,5వ తేదీన జిల్లాలోని 20 పోలింగ్ కేంద్రా లలో జరుగుతాయ న్నారు.ఓట్ల లెక్కి ంపు డిసెంబర్,9వ తేదీన జరుగు తుందని, 12వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ సమయంలో జిల్లాలో ఎక్కడా ఎన్నికల ప్రవర్తనా నియమా వళి ఉల్లంఘనలు జరగ కుండా అధికారులు చూడాలన్నారు. జిల్లాలో ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు 2605 మంది ఓటర్లు ఉన్నారని,20 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగి ందన్నారు. పోలింగ్ 5వ తేదీ ఉద యం గం.8 నుండి సాయంత్రం గం. 4వరకు నిర్వహిస్తారని, ఎన్నికల నిర్వ హణకు 144 మంది సిబ్బందిని నియమిం చినట్లు తెలిపారు. సమా వేశంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, వాణి, ఎం.వి. రమణ, ఎల్డిఎమ్ నీలాద్రి, డీఆర్డీ ఏ పీడీ విజయరాజు, జిల్లా పంచాయతీ అధికారి అనురాధ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర - పాలకొల్లు : విద్యార్థులు క్రీడలలో ప్రత్యేక ఆసక్తి కలిగి ఉండాలని, పాలకొల్లు ఫెమినా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు మాచేపల్లి ఉమ అన్నారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు శారీరక దారుఢ్యం మెరుగు పరుచుకోవచ్చని ఆమె సూచించారు. గురువారం పాలకొల్లు జివిఎస్వి ఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పాలకొల్లు ఫెమినా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం హెచ్ఎం రాయపూడి భవాని ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ మాట్లాడుతూ పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా, పాఠశాల విద్యార్థులలో ప్రతిభా పాటవాలను పెంపొందించేలా అవిరళ కృషి చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యా యుడు రాయపూడి భవానీప్రసాద్ మాష్టారుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ ను అందజేశారు. పాలకొల్లు ఫెమినా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు మాచేపల్లి ఉమ, సెక్రెటరీ ఇమ్మిడి లలిత, క్లబ్ సభ్యులు నంబూరి భాగ్యలక్ష్మి, కంచర్ల సుశీల, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఎంసీ ఛైర్మన్‌గా పులపర్తి



విశాలాంధ్ర-భీమవరం: పిఎంసి ఛైర్మన్‌గా భీమ వరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు ఎన్నిక కానున్నారు. పిఏసి పదవిని జనసేనకు కేటాయించడంతో పులపర్తి రామాంజ నేయులు పేరును పవన్ కళ్యాణ్ సూచిం చారు. వైకాపాకు అసెంబ్లీలో సంఖ్యా బలం లేకున్నా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ వేయడంతో ఎన్నిక అనివార్యమైంది. కూటమి సంఖ్యాబలం రీత్యా పులపర్తి రామాంజ నేయులు ఎన్నిక లాంఛనమే. ఈ నేపథ్యంలో పులపర్తి అభిమానులు, కూటమి శ్రేణులు భీమవరంలో ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకుంటున్నారు.

డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం దళారులను ఆశ్రయించవద్దు

- ఉప రవాణా కమిషనరు కరీమ్ వెల్లడి

విశాలాంధ్ర-ఏలూరు: డ్రైవింగ్ లైసెన్స్‌ల కొరకు దళారులెవరినీ ఆశ్రయించ వద్దని ఏలూరు జిల్లా ఉప రవాణా కమిషనరు కరీమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దళారుల వ్యవస్థ నిర్మూలించి రవాణా శాఖ సేవలను పౌరులకు మరింత చేరువ చేసే ఉద్దేశ్యంతో 2018వ సంవత్సరంలోనే ప్రభుత్వం లెర్నింగ్ లైసెన్స్, ఎఫ్ఐఎల్, ఎఫ్సి, పర్మిట్ తదితర 83 సేవలను ఆన్ లైన్ విధానంలోకి తీసుకువచ్చిందని తెలిపారు.ఈ విధానం ద్వారా పౌరులు సిఎస్ సి సెంటర్ల,ఇ- సేవల ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన రుసుం మాత్రమే చెల్లించి రవాణా సేవలు పొందవచ్చని పేర్కొన్నారు.ఈ సమయంలో సరైన పత్రాలను అప్ లోడ్ చేయాల్సి ఉంటుందని వాటిని కార్యాలయ సిబ్బంది వారి విధుల్లో భాగంగా పరిశీలించి అప్రూవల్ చేస్తారని వెల్లడించారు. అదే సమయంలో సరైన పత్రాలు లేని దస్త్రాన్ని తిరస్కరించబడటం జరుగుతుందని తెలిపారు. వాహనాలకు సంబంధించి www.vahan.parivahan. gov.in డ్రైవింగ్ లైసెన్స్‌లకు సంబంధించి www.sarathi. parivahan. gov.in వెబ్ సైట్ల ద్వారా తమ మొబైల్ ఫోన్, కంప్యూటర్లను వినియోగించు కొని పౌరులు రవాణా సేవలు పొంద వచ్చన్నారు. అవగాహన లేనివారికి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పౌర సమాచారం కేంద్రం ద్వారా సేవలు అందిస్తున్నామని ఎవరికైనా రవాణా సేవలను పొందుటలో ఇబ్బం దులు కలిగిన ఎడల ఆర్టీవో లేదా డిటిసి మొబైల్ ఫోన్ నెంబర్లకు (9154294210, 9154294105) ఫోన్ చేసి కార్యాలయ పనివేళలలో సంప్రదించ వచ్చన్నారు. లెర్నింగ్ లైసెన్స్ పరీక్షలో 10 నిమిషాల సమయంలో 20 ప్రశ్నలలో 12 వాటికి సరైన సమాధానం ఇచ్చిన వారు ఉత్తీర్ణులు అవుతారని నెలరోజుల తర్వాత ఆన్‌లైన్‌లో రుసుము చెల్లించి వాహనంతో టెస్ట్ ట్రాక్‌కు వెళ్లి పర్మి నెంట్ లైసెన్స్‌లు పొందవచ్చని, డ్రైవింగ్ లైసెన్స్‌ల కొరకు దళారులను ఆశ్రయించవద్దని ఆయన తెలిపారు.

క్లినిక్, మెడికల్ షాపు సీజ్

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : మండలం లోని ఉప్పాడలో ఉన్న ఒక మెడికల్ షాప్, క్లినిక్‌ను గురువారం వైద్య బృందం సభ్యులు తనిఖీలు నిర్వహించి సీజ్ చేశారు. వివరా ల్లోకి వెళితే మండలంలోని ఉప్పాడ శివారు సుబ్బంపేటకు చెందిన ఒక బాలిక ఆర్ఎంపి చేసిన వైద్యం వికటించి మంగళవారం రాత్రి మృతి చెందింది. దీనిపై బాలిక తల్లి మైలపల్లి మల్లేశ్వరి ఆరోపించింది. దీనిపై స్పందించిన జిల్లా అధికారులు మెడికల్ షాపు, క్లినిక్‌పై తనిఖీలు నిర్వహిం చారు. జిల్లా అధికా రుల ఆదేశాల మేరకు వాటిని సీజ్ చేశారు. ఆర్ఎంపీ, మృతి చెందిన బాలిక కుటుంబ సభ్యుల నుంచి వాంగ్మూలాలు రికార్డ్ చేశారు. వాంగమూలాల్ని జిల్లా ఉన్నత అధికారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సుబ్బారాజు, వైద్యాధికారి సుష్మ పాల్గొన్నారు.

దారి దోపిడీలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

31.500 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు: జాతీయ రహదారిలో దారి దోపిడీలకు పాల్పడుతున్న ముఠా సభ్యులను ద్వారక తిరుమల పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి 31.500 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి డి. శ్రావణ్ కుమార్ తెలిపారు.గురువారం డి.ఎస్.పి. కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి. డి.శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం అక్టోబర్ 25వ తేదీ రాత్రి దేవరపల్లి మండలం చిన్నాయగూడెం గ్రామానికి చెందిన ఆలూరి శాంత కుమార్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం పై భీమడోలులో ఉంటున్న తన భార్య వద్దకు వస్తూ ద్వారకాతిరుమల మండలం కప్పలగుంట గ్రామంలోని జాతీయ రహదారిలో గల ఒక కల్వర్టు వద్ద ఆగగా, ప్రక్కనే పొలాలలో దాగివున్న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు అతనిపై దాడి చేసి, అతని వద్ద గల రూ.10వేల నగదు,సెల్ ఫోను, బంగారపు ఉంగరాలను బలవంతంగా లాక్కొని, అతని కాళ్ళు,చేతులు కట్టి చెట్లపొదల్లో పడవేసి పరారయ్యారు. దీంతో బాధితుడు శాంత కుమార్ ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ద్వారక తిరుమల ఎస్. ఐ.టి సుధీర్ కేసు నమోదు చేసి తన సిబ్బం దితో భీమడోలు సి.ఐ. విల్సన్ పర్యవేక్షణలో బృందంగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి జాతీయ రహదారిలో దోపిడీకి పాల్పడిన రాజ మండ్రి అర్బన్ జిల్లా కొంతమూరు గ్రామంలోని జంగాలు కాలనీకి చెందిన మానిపాటి విజయ్ కుమార్, రాజమండ్రి అర్బన్ జిల్లా చింతల నామవరం గ్రామానికి చెందిన దామిరెడ్డి త్రిమూర్తులను అరెస్టు చేసి వారి వద్ద రూ. 5వేల నగదు, ఒక బంగారపు ఉంగరం, ముద్దాయిలు నేరం చేయుటకు ఉపయోగించిన పాసింజర్ ఆటో ను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు.పాత నేరస్తుడైన విజయకుమార్ వద్ద గతంలో చేసిన దోపిడీలకు సంబంధించి 31.500 గ్రాముల బంగారు ఆభరణాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. విజయకుమార్ రెండు సంవత్సరాల క్రితం తన స్నేహితులైన సాల వెంకన్న, ముంతాజ్, రవి, మానస, సంజీవ్ అనే వ్యక్తులతో ఒక ముఠాగా ఏర్పడి ఒక కారుని అద్దెకి తీసుకొని దారి దోపిడీలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. దోపిడీలకు పాల్పడిన విజయ్ కుమార్, త్రిమూర్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి బంగారు ఆభర ణాలు స్వాధీనం చేసుకున్న ఎస్ఐ సుధీర్, భీమడోలు సిఐ ఎస్ హెచ్ సి శ్రీనివాసరావు, ద్వారకాతిరుమల పిఎస్ పీసీ ప్రసాద్, ద్వారకా తిరుమల పిఎస్ హోమ్ గార్డ్ ప్రకాష్ బాబులను డి.ఎస్.పి. డి.శ్రావణ్ కుమార్ అభినందించారు.

శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా కిట్లు బహూకరణ

విశాలాంధ్ర-ఏలూరు : స్థానిక శాంతి నగర్ శ్రీ చైతన్య పాఠశాల ఎన్.ఎస్. ఎస్ (నాసా స్పేస్ కాంటెస్ట్) విద్యా ర్థులకు నాసా కిట్లను అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బి.శివకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్ సి. ఆర్.ఆర్.విద్యాసంస్థల కంప్యూటర్ విభాగ ప్రొఫెసర్ శ్రీ సి.హెచ్. కిషోర్ బాబు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రతి పౌరునికి ఎంతో అవసరమని, భవిష్యత్ తరాలకు నాసా అధునాతన ప్రాజెక్టులను మానవజాతి అభివృద్ధికి తోడ్పడేలా, భూగ్రహంపై మాత్రమే కాకుండా ఇతర గ్రహాలకు మానవ మనుగడను విస్తరింపజేయడంలో నాసా సంస్థ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎ.జి.ఎం (ఏలూరు-పాలకొల్లు) శ్రీ ఎస్.పార్థసారథి, రీజనల్ ఇంచార్జ్ శ్రీ సి.హెచ్. ఉదయభాస్కర్, జోనల్ ఎకడమిక్ కోఆర్డినేటర్ శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు గార్లు ఎంపికైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రు లకు, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా నాసా కిట్లను విద్యార్థులకు బహూకరించారు. సభలో జోనల్ ఎకడమిక్ డీన్ శ్రీ జె. సంజీవ్ కుమార్, ఎ.ఓ.శ్రీ ప్రవీణ్ కుమార్, నాసా టీచర్ ఇంచార్జ్ కుమారి.బి. దేవి దేవీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు

విశాలాంధ్ర-ఏలూరు: రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోపు వారి ఖాతాలకు సొమ్ము జమచేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లోని జెసి ఛాంబర్‌లో గురువారం ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై పౌర సరఫరాలు, సహకార, మార్కెటింగ్, వ్యవసాయశాఖ అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వారి సమీప రైతు సేవా కేంద్రంను సంప్రదిస్తే ధాన్యం కొనుగోలు కేంద్రంలోని పనిచేయు సిబ్బంది స్వయంగా కల్లాల వద్దకు వచ్చి ధాన్యాన్ని పరీక్షించి నియమ నిబంధనల ప్రకారం ధాన్యము ఉన్నచో ప్రభుత్వం వారిచే కల్పిం అన్నీ సౌకర్యములతో రైతు కోరిన రైస్ మిల్లుకు తరలించడం జరుగుతుందన్నారు. అట్లు తరలి ంచినట్లు రైస్ మిల్లరు ధృవీకరించిన 48 గంటలలోపు రైతు ఆధార్ అను సంధానిత బ్యాంకు ఖాతాలో ధాన్యం సొమ్ము రైతులకు చెల్లింపు జరుగు తుందన్నారు. రవాణా వాహనానికి అమర్చిన జి.పి.ఎస్. పరికరము వల్ల ఏమైనా ఇబ్బందులు ఎదురుచ్చన్నచో, ధాన్యం కొనుగోలునకు సంబంధించి రైతులకు ఎటువంటి సందేహములు ఉన్నా వారి ఫిర్యాదులను చేయుట కొరకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ (కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812-230448, 7702003584,టోల్ ఫ్రీ 18004256453)నకు కాల్ చేయవచ్చన్నారు.